




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 1 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 345 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## క్వింటా పసుపు రూ.15,025

నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో రికార్డుస్థాయి ధర






# 11,062 పోస్టులతో మెగా డీఎస్సీ

## నోటిఫికేషన్ రిలీజ్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**తొలిసారిగా ఆన్ లైన్ ఎగ్జామ్**

**మార్చి 4 నుంచి దరఖాస్తుల స్వీకరణ**

- **గతంలో అప్లై చేసినోళ్లు మళ్లీ దరఖాస్తు చేసుకోవద్దు.**
- **త్వరలో రాత పరీక్ష తేదీల ప్రకటన**






**హైదరాబాద్, ఫిబ్రవరి 29 (అక్షరం న్యూస్):**

రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ను ప్రభుత్వం జారీ చేసింది. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ను సీఎం రేవంత్ రెడ్డి తన నివాసంలో విడుదల చేశారు. మార్చి 4 నుంచి ఏప్రిల్ 2 వరకు డీఎస్సీ దరఖాస్తు లను స్వీకరిస్తారు. దరఖాస్తు రుసుం రూ. 1000గా ప్రభుత్వం నిర్ణయించింది రాష్ట్రవ్యా ప్తంగా 11 పట్టణాల్లో ఆన్లైన్లో పరీక్షలను నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన తేదీలను సర్కారు త్వరలో ప్రకటించనుంది. గతంలో దరఖాస్తు చేసినవాళ్లు మళ్లీ చేయాల్సిన అవసరం లేదని.. కొత్త డీఎస్సీకి వాటిని పరిగణనలోనికి తీసుకోనున్నారు. గతేడాది సెప్టెంబరు 6న 5,089 పోస్టులతో జారీ చేసిన డీఎస్సీ ప్రకటనను రద్దు చేస్తూ బుధవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పోస్టులను అదనంగా పెంచి తాజాగా గురువారం నోటిఫికేషన్ ఇచ్చింది.

మిగతా 2లో..




## మెట్రో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పెట్టండి

భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్‌ను కోరిన ఉప ముఖ్యమంత్రి భట్టి

• 2లో



# మేడిగడ్డపై విచారణకు కమిటీ వేసిన కేంద్రం

**కాళేశ్వరం డిజైన్లను సీడబ్ల్యూసీ అప్రూవ్ చేయలేదు**

**ఇన్వెస్ట్‌మెంట్‌క్లియరెన్స్ కూడా ఇవ్వలేదు**

**ప్రాజెక్టు వ్యయంపై ప్రశ్నిస్తే గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాట వేసింది**

**తుమ్మిడిహెట్టి వద్ద నీళ్లు లేవని ఏనాడూ సీడబ్ల్యూసీ చెప్పలేదు**

**బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదు**

**మేడిగడ్డ సమాచారం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇవ్వడం లేదు**

**మెయింటనెన్స్ లేక శ్రీశైలం, సాగర్‌కు ముప్పు ఉందని హెచ్చరిక**

**వారంలో బ్యారేజీ పరిశీలన..నెల రోజుల్లో ప్రాథమిక నివేదిక**

**కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సలహాదారు వెదిరె శ్రీరావ్ వెల్లడి**



**హైదరాబాద్, ఫిబ్రవరి 29 (అక్షరం న్యూస్):** మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై విచారణ కోసం నేషనల్ డ్యామ్? సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్?ఏ) ఎక్స్?పర్ట్, సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ చంద్రశేఖర్?అయ్యర్?నేతృత్వంలో నిపుణుల?కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సలహాదారు వెదిరె శ్రీరామ్ ?వెల్లడించారు. ఈ కమిటీ వారం రోజుల్లోనే బ్యారేజీని సందర్శిస్తుం దన్నారు. నాలుగు

# నేటి నుంచి ధరణి సదస్సులు

- **తహసీల్దార్లు, ఆర్డీవోలు, కలెక్టర్లకు పవర్స్**
- **మార్చి 9 వరకు రెవెన్యూ స్పెషల్ డ్రైవ్**
- **పెండింగ్ లో 2,45,037 దరఖాస్తులు**
- **సవరించిన సమాచారం ఆన్‌లైన్ లోకి**
- **మార్గదర్శకాలు జారీ చేసిన సర్కార్**

మిగతా 2లో..




**హైదరాబాద్, ఫిబ్రవరి 29 (అక్షరం న్యూస్):** ధరణి సమస్యలను పరిష్కరించేందుకు మార్చి 1 నుంచి 9వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిశీలనకు తాజాగా

# భళా భారత్!

**విశ్లేషకుల అంచనాలను మించిన ఆర్థిక ప్రగతి**

**మూడో త్రైమాసికంలో 8.4 శాతానికి జీడీపీ వృద్ధి**

**మాన్యుఫాక్చరింగ్, మైనింగ్, నిర్మాణ రంగాల్లో జోష్**

**2023-24 వృద్ధి రేటు అంచనా 7.6 శాతానికి పెంపు**






• 2లో

## భారత్‌లో 13,874 చిరుతలు

## ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా చిన్నా రెడ్డి బాధ్యతలు

హైదరాబాద్, : రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా డా.చిన్నా రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. గురువారం మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ ప్రజావాణి ఆఫీస్‌లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయనను అభినందించారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించటానికి ప్రభుత్వం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా డా. చిన్నా రెడ్డిని నియమిం



# మేడిగడ్డపై విచారణకు కమిటీ వేసిన కేంద్రం

నెలల్లోగా పూర్తి నివేదిక ఇవ్వాలని కమిటీని కేంద్రం ఆదేశించిందని తెలిపారు. బ్యారేజీ కుంగుబాటుపై నెల రోజుల్లోనే కమిటీ ప్రాథమిక నివేదిక ఇస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్లకు సీడబ్ల్యూసీ ఆమోదం తెలిపినట్లుగా బీఆర్ఎస్ ?తప్పుడు ప్రచారం చేస్తున్నదని, అది నిజం కాదని తేల్చిచెప్పారు.

“తెలంగాణ ఇరిగేషన్? డిపార్ట్?మెంట్?లో అంతర్భాగమైన సెంట్రల్? డిజైన్స్?ఆర్గనైజేషన్ ?మాత్రమే డిజైన్లను అప్రూవ్? చేసింది. సీడబ్ల్యూసీ దాన్ని ఆమోదించలేదు. డిజైన్? ఫెయిల్యూర్?కు సీడబ్ల్యూసీకి ఎలాంటి సంబంధం లేదు. ప్రాజెక్టుకు ఇన్వెస్ట్?మెంట్?క్లియరెన్స్ ?కూడా సీడబ్ల్యూసీ ఇవ్వలేదు’ అని స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్?లోని సీజీవో టవర్స్?లో మీడియాతో వెదిరె శ్రీరామ్? మాట్లాడారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు, కృష్ణా బోర్డుకు ప్రాజెక్టుల అప్పగింత, గోదావరిపై ప్రాజెక్టులు, కృష్ణా జలాల పంపిణీపై కొత్త ట్రిబ్యునల్? ఏర్పాటు తదితర అంశాలపై పవర్?పాయింట్?ప్రజెంటేషన్?ఇచ్చారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగి నాలుగు నెలలు గడిచిందని, ఇప్పటి వరకు బ్యారేజీకి సంబంధించిన సమాచారం రాష్ట్రం నుంచి రావడం లేదని అన్నారు.

“గతేడాది అక్టోబర్?21న మేడిగడ్డ బ్యారేజీ కుంగితే రెండు రోజుల్లోనే ఎన్డీఎస్ఏ టీమ్?వచ్చి బ్యారేజీని పరిశీలించింది. బోట్?లో వెళ్లి కుంగిన బ్యారేజీ ప్రాంతాన్ని పరిశీలించేందుకు టీమ్? ప్రయత్నిస్తే ఇక్కడి అధికారులు, ఇంజనీర్ల నుంచి సహాయ నిరాకరణ ఎదురైంది. బ్యారేజీకి సంబంధించి 20 రకాల డేటా ఇవ్వాలని కోరితే అప్పటి బీఆర్ఎస్?ప్రభుత్వం కొన్ని వివరాలు మాత్రమే ఇచ్చింది. పది రోజుల కింద మిగతా డేటా ఇవ్వాలని కోరితే ప్రస్తుత కాంగ్రెస్?ప్రభుత్వం కూడా ఆ వివరాలు ఇవ్వడం లేదు’ అని తెలిపారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణానికి ముందు జియోలాజికల్?ప్రొఫైల్ సర్వే చేయలేదని, ఎన్?జీఆర్ఐ సపోర్టు కూడా తీసుకోలేదని ఆయన తప్పుబట్టారు. “బ్యారేజీ నిర్మాణం ఎప్పుడు పూర్తయ్యిందో.. బ్లాక్?ల వారీగా వర్క్?కంప్లీషన్?సర్టిఫికెట్లు, థర్డ్?పార్టీ క్వాలిటీ కంట్రోల్, వర్షాకాలం ప్రారంభానికి ముందు.. తర్వాత చేసిన ఇన్?స్పెక్షన్?సహా ఇతర వివరాలేవి అప్పటి బీఆర్?ఎస్? ప్రభుత్వం గానీ, ఇప్పటి కాంగ్రెస్? ప్రభుత్వం గానీ ఎన్?డీఎస్?ఏకు ఇవ్వలేదు’ అని అన్నారు.

తుమ్మిడిహెట్టి వద్ద నీళ్లు లేవని ఎప్పుడూ చెప్పలే

తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని సీడబ్ల్యూసీనే చెప్పినట్లు బీఆర్ఎస్?పేర్కొంటున్నదని, ఇది అవాస్తవమని వెదిరె శ్రీరామ్? అన్నారు. “తుమ్మిడిహెట్టి వద్ద 165 టీఎంసీల నీటి లభ్యత ఉందని సీడబ్ల్యూసీ అప్పుడు, ఇప్పుడూ చెప్తున్నది. రూ.40వేల కోట్లతో పూర్తయ్యే కాళేశ్వరం ప్రాజెక్టును రీ డిజైన్?పేరుతో రూ.80 వేల కోట్లకు పెంచి కేంద్రానికి డీపీఆర్?పంపారు. ప్రాజెక్టు వ్యయం అంతలా ఎందుకు పెరుగుతుందని కేంద్రం ప్రశ్నిస్తే.. అప్పట్లో బీఆర్?ఎస్? ప్రభుత్వం తమ రాష్ట్ర సొంత నిధులతో ప్రాజెక్టు నిర్మిస్తున్నాం కాబట్టి ఆ వివరాలు చెప్పాల్సిన అవసరం లేదని దాట వేసింది. అందుకే ఇన్వెస్ట్?మెంట్? క్లియరెన్స్?ను సీడబ్ల్యూసీ ఇవ్వలేదు’ అని తెలిపారు.

తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్తూ మేడిగడ్డకు ప్రాజెక్టు సైట్?ను అప్పటి బీఆర్?ఎస్? సర్కార్? మార్చిందని ఆయన అన్నారు. ప్రాణహిత – చేవెళ్ల హెడ్?వర్క్స్?లేకుండానే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ తర్వాత బీఆర్ఎస్? ప్రభుత్వం రూ.11,917 కోట్లు ఖర్చు చేశాయని, రీ ఇంజనీరింగ్?తో అందులో ఎక్కువ పనులు తిరిగి ఉపయోగించుకునే అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించకపోవడం కాంగ్రెస్, బీఆర్ఎస్?ప్రభుత్వాల వైఫల్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి ఉంటే చర్చలు జరిపి ఒప్పించేదని పేర్కొన్నారు.

స్టెబిలైజేషన్? లెక్కలన్నీ గందరగోళం

హెడ్?వర్క్స్?లేకుండా ప్రవహించే నీటి ఆధారంగా దేశంలో నిర్మించిన ఏకైక ప్రాజెక్టు దేవాదుల మాత్రమేనని వెదిరె శ్రీరామ్? తెలిపారు. కంతనపల్లి వద్ద బ్యారేజీ నిర్మించాల్సి ఉండగా బీఆర్ఎస్?ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తుపాకులగూడెం వద్ద బ్యారేజీని నిర్మించిందని అన్నారు. ఇక్కడ 83 మీటర్ల లెవల్?లో నీటిని నిల్వ చేయడానికి చత్తీస్?గఢ్?అభ్యంతరం చెప్తున్నదని పేర్కొన్నారు. ఆ రాష్ట్రాన్ని ఒప్పించడానికి అప్పటి బీఆర్?ఎస్? ప్రభుత్వం కనీసం కేంద్రాన్ని సంప్రదించలేదని ఆయన అన్నారు.

తుపాకులగూడెం బ్యారేజీ నిర్మాణంతో ఇచ్చంపల్లి బ్యారేజీ నిర్మాణానికి అడ్డంకులు సృష్టించారని తెలిపారు. ఎస్సారెస్పీ స్టేజీ – 2 ఆయకట్టును కాళేశ్వరం, దేవాదుల కింద స్టెబిలైజ్?చేస్తామని చూపించారని, ఆయకట్టు స్టెబిలైజేషన్?లెక్కలన్నీ గందరగోళంగా ఉన్నాయన్నారు. వేల కోట్లు ఖర్చు చేసినా దేవాదుల ఆయకట్టుకు నీళ్లు రాలేదని తెలిపారు. తనకు వరంగల్?జిల్లాలో ఐదెకరాల భూమి ఉందని, ఇప్పటి వరకు ఆ పొలానికి దేవాదుల నీళ్లు రాలేదని వెదిరె శ్రీరామ్? అన్నారు.

ఇన్వెస్టిగేషన్లు లేకుండా రిపేర్లపై నిర్ణయం తీసుకోలేం

జియో ఫిజికల్, జియో టెక్నికల్?ఇన్వెస్టిగేషన్లు చేయకుండా మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేమని వెదిరె శ్రీరామ్? స్పష్టం చేశారు. ఒకవేళ మేడిగడ్డ బ్యారేజీలో ఎక్కువ డ్యామేజీలు ఉంటే ఇచ్చంపల్లి వద్ద బ్యారేజీ నిర్మించి దాని బ్యాక్?వాటర్?తో కాళేశ్వరం పంపులు రన్?చేయవచ్చన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించినా మంచిదేనని తెలిపారు. ముంపుపై మహారాష్ట్ర తో సంప్రదింపులు జరపాలని కేంద్రాన్ని కోరితే తాము చర్చించి ఒప్పించేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు.

కృష్ణా జలాలను మళ్లీ పంపిణీ చేస్తం

బచావత్ ?ట్రిబ్యునల్?ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీలతో పాటు బ్రజేశ్?ట్రిబ్యునల్?సిఫార్సు చేసిన 190 టీఎంసీలను కలిపి కొత్త ట్రిబ్యునల్?తెలంగాణ, ఏపీకి పునః పంపిణీ చేస్తుందని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సలహాదారు వెదిరె శ్రీరామ్? వెల్లడించారు. “కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయం కొత్త ట్రిబ్యునల్?తోనే పరిష్కారమవుతుంది. తెలంగాణకు దక్కాల్సిన వాటా కోసం కొత్త ట్రిబ్యునల్?వద్ద బలమైన వాదనలు వినిపించాలి.

ఏడాది వ్యవధిలోనే నీటి పంపకాలు చేయాలని మేము కొత్త ట్రిబ్యునల్?ను కోరుతున్నం. నీటి వాటాల పంపకాలపై కొత్త చట్టం త్వరలోనే రాబోతున్నది. అది అమల్లోకి వస్తే మూడేండ్లలోనే ఏదైనా ఓ ట్రిబ్యునల్?నీటి వాటాలు తేల్చుతూ తీర్పు వెలువరిస్తుంది’ అని అన్నారు. విభజన చట్టం ప్రకారం కామన్?ప్రాజెక్టులను టేకోవర్?చేసుకునే హక్కు కేఆర్ఎంబీకి ఉన్నా కేంద్రం ఆ ప్రయత్నం చేయలేదని వెదిరె శ్రీరామ్? తెలిపారు. ఏపీ అక్రమంగా రాయలసీమ లిఫ్ట్?స్కీం చేపట్టిన తర్వాత రెండో అపెక్స్?కౌన్సిల్?సమావేశం నిర్వహించి, రెండు రాష్ట్రాల సీఎంల సమ్మతితోనే కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ జ్యూరిస్?డిక్షన్?ఖరారు చేస్తూ గెజిట్?నోటిఫికేషన్?ఇచ్చామని అన్నారు.

శ్రీశైలం, సాగర్?కూ ముప్పు!

ఆపరేషన్?, మెయింటనెన్స్? సరిగ్గా లేక శ్రీశైలం, నాగార్జునసాగర్? ప్రాజెక్టులు కూడా ప్రమాదంలో ఉన్నాయని వెదిరె శ్రీరామ్? తెలిపారు. ఇప్పటికే మేడిగడ్డ బ్యారేజీ ప్రమాదకర పరిస్థితుల్లో ఉందని అన్నారు. “ప్రజలను భయపెట్టడానికి ఈ విషయం చెప్పడం లేదు. శ్రీశైలం, నాగార్జునసాగర్?ప్రాజెక్టులను ఎన్?డీఎస్ఏ బృందాలు పరిశీలించి రిపోర్టులు ఇచ్చాయి. వాటి ఆధారంగా ఆయా ప్రాజెక్టులకు రిపేర్లు చేయాల్సిందే. నీళ్లు మాత్రం కావాలి.. ప్రాజెక్టుల నిర్వహణ, రిపేర్లు తమకు అవసరం లేదన్నట్టుగా రెండు రాష్ట్రాల(ఏపీ, తెలంగాణ) తీరు ఉంది’ అని మండిపడ్డారు. రాష్ట్రాలు నిర్మించే ప్రాజెక్టులను అడ్డుకునే అధికారం కేంద్ర సంస్థలకు లేదని అన్నారు.

విభజన చట్టం ప్రకారమే..!

కేఆర్ఎంబీనే తెలంగాణకు నీటి వాటాల్లో కోత పెట్టినట్టుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. కేంద్రాన్ని, కేఆర్ఎంబీని విలన్?గా చూపించే ప్రయత్నం చేస్తున్నారని వెదిరె శ్రీరామ్? మండిపడ్డారు. ఏపీ రీ ఆర్గనైజేషన్? యాక్ట్? డ్రాఫ్ట్? చేసిందే యూపీఏ ప్రభుత్వమని అన్నారు. ఆ యాక్ట్?లోనే అపెక్స్?కౌన్సిల్, కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ ఉండాలని స్పష్టతనిచ్చారని తెలిపారు. “తెలంగాణ, ఏపీకి ఉమ్మడిగా శ్రీశైలం, నాగార్జున సాగర్?ప్రాజెక్టులు ఉన్నాయి.

వాటి నిర్వహణను కేంద్రానికి ఇవ్వాలని విభజన చట్టంలోనే ఉంది. అప్పుడు చట్టం రూపొందించిన కాంగ్రెస్?పార్టీ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేది లేదని చెప్తున్నది’ అని వెదిరె శ్రీరామ్? అన్నారు. 1,500 ఏపీ పోలీసులు సాగర్?పైకి చొచ్చుకువచ్చారు కాబట్టే అక్కడ సీఐఎస్ఎఫ్ ?బలగాలను మోహరించామని తెలిపారు. సాగర్?డ్యాం కుడివైపు గేట్లను తెలంగాణకు స్వాధీనం చేయాల్సిందేనని ఏపీని ఆదేశించినట్లు వెల్లడించారు. రెండు రాష్ట్రాల పోలీసులు కొట్టుకునే పరిస్థితి వచ్చిందని, శాంతి భద్రతల సమస్య తలెత్తింది కాబట్టే కేంద్రం జోక్యం చేసుకోవాల్సి వచ్చిందని ఆయన అన్నారు.

కేటీఆర్..! నేను కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిని

భువనగిరి ఎంపీ సీటు కోసమే తాను ప్రాజెక్టుల అంశంపై మాట్లాడుతున్నట్లుగా కేటీఆర్?కామెంట్స్? చేయడాన్ని వెదిరె శ్రీరామ్ తీవ్రంగా తప్పుబట్టారు. “నేను కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగానే ఇక్కడ మాట్లాడుతున్న. పదేండ్లుగా కేంద్ర ప్రభుత్వంలో పని చేస్తున్న. బీజేపీలో క్రియాశీలంగా లేను. నేను పొలిటికల్?కామెంట్స్?చేయాలని అనుకుంటే బీజేపీ ఆఫీస్?లోనే ప్రెస్?మీట్?పెట్టేవాడ్ని. భువనగిరి ఎంపీ టికెట్?అనేది నా పర్సనల్?అంశం. నాకు టికెట్?ఇవ్వాలా లేదా అనేది పార్టీ నిర్ణయం తీసుకుంటుంది. కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్, బీఆర్ఎస్?తప్పుడు ప్రచారం చేస్తున్నాయి కాబట్టే నేను ప్రెస్?మీట్?పెట్టి అన్ని ఆధారాలతో నిజాలు వెల్లడిస్తున్న’ అని ఆయన స్పష్టం చేశారు.

అడిషనల్ టీఎంసీ పనులకు ఆమోదం లేదు

తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టు సైట్?ను మార్చిన తర్వాత అదనంగా 30 టీఎంసీల నీటి లభ్యత మాత్రమే పెరిగిందని, ప్రాణహిత కన్నా కాళేశ్వరం ఆయకట్టు 1.80 లక్షల ఎకరాలు మాత్రమే ఎక్కువని వెదిరె శ్రీరామ్? తెలిపారు. కానీ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం మూడు రెట్లు పెరిగిందని తెలిపారు. 96 రోజుల్లో రోజుకు 2 టీఎంసీలు ఎత్తిపోసేందుకు సీడబ్ల్యూసీ అనుమతులు ఇచ్చిందని, అయినా రూ.30 వేల కోట్లతో అడిషనల్?టీఎంసీ పనులు చేపట్టారని, ఆ పనులకు కేంద్రం ఆమోదం తెలుపలేదని అన్నారు.

కొత్తగా ఆయకట్టు, స్టోరేజీ కూడా పెరగడం లేదని అందుకే అడిషనల్?టీఎంసీకి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. అలాగే ఆర్థిక సంస్థల నుంచి రూ.28 వేల కోట్లు లోన్లు ఇవ్వకుండా కట్టడి చేశామని అన్నారు. అడిషనల్?టీఎంసీ చేపట్టిన తర్వాత ప్రాజెక్టు కాస్ట్?బెనిఫెట్?రేషియో పెంచి చూపించడానికి సాగు విస్తీర్ణం ఒక్కో టీఎంసీకి ఎనిమిది నుంచి పది శాతం పెంచి చూపించారని పేర్కొన్నారు. సీతారామ ఎత్తిపోతల్లోనూ ఇలాగే సాగు విస్తీర్ణం పెంచి చూపించారని అన్నారు.

నీళ్ల అవసరం ఉన్నా 299 టీఎంసీలకే ఒప్పుకున్నరు

ఉమ్మడి ఏపీకి కృష్ణా నదిలో 811 టీఎంసీల నికర జలాల కేటాయింపులు ఉండగా అందులో తెలంగాణకు 299 టీఎంసీలు తీసుకునేందుకు 2015లో అప్పటి బీఆర్?ఎస్? ప్రభుత్వం ఒప్పుకుందని, ఇందులో కేంద్ర ప్రభుత్వం ప్రమేయం ఎంతమాత్రం లేదని వెదిరె శ్రీరామ్? స్పష్టం చేశారు. 2019 వరకు అంతే నీటిని తీసుకునేందుకు బోర్డు మీటింగుల్లోనూ తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ వచ్చిందన్నారు. 2020 నుంచి మాత్రం కృష్ణాలో 50 శాతం వాటా ఇవ్వాలని అడుగుతున్నదని తెలిపారు. “2015లో 299 టీఎంసీలు తీసుకునేందుకు అంగీకారం తెలిపే నాటికే పాలమూరు – రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, డిండి లిఫ్ట్, ఎస్ఎల్బీసీ ప్రాజెక్టులకు ఇంకో 200 టీఎంసీల నీటి అవసరం ఉంది. అయినా 299 టీఎంసీలు తీసుకు నేందుకు అప్పటి బీఆర్?ఎస్? సర్కార్? అంగీకారం తెలిపింది’ అని అన్నారు.

# భళా భారత్!

## విశ్లేషకుల అంచనాలను మించిన ఆర్థిక ప్రగతి

## మూడో త్రైమాసికంలో 8.4 శాతానికి జీడీపీ వృద్ధి

## మాన్యుఫాక్చరింగ్, మైనింగ్, నిర్మాణ రంగాల్లో జోష్

## 2023-24 వృద్ధి రేటు అంచనా 7.6 శాతానికి పెంపు

న్యూఢిల్లీ: భారత ఆర్థిక ప్రగతి చక్రం మరింత వేగం పుంజుకుంది. ఈ ఆర్థిక సంవత్సరం (2023-24)లో డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు ఏకంగా 8.4 శాతానికి ఎగబాకింది. బ్లూంబర్గ్ సర్వేలో ఆర్థికవేత్తలు అంచనా వేసిన 6.6 శాతం వృద్ధితో పోలిస్తే చాలా అధికమిది. ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న బడా ఆర్థిక వ్యవస్థగా భారత్ తన స్థానాన్ని మరోసారి పదిలం చేసుకోగలిగింది. తయారీ రంగం రెండంకెల వృద్ధిని కనబర్చడంతో పాటు మైనింగ్ అండ్ క్వారీయింగ్, నిర్మాణ రంగాల మెరుగైన పనితీరు ఇందుకు దోహదపడింది. గత ఆర్థిక సంవత్సరం (2022-23)లో ఇదే త్రైమాసికానికి వృద్ధి రేటు 4.3 శాతంగా ఉంది. క్యూ3 వృద్ధి అంచనాలను మించడంతో పాటు జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎసఓ) ఈ ఆర్థిక సంవత్సరంలో జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసిక (క్యూ1) వృద్ధి రేటును తొలుత ప్రకటించిన 7.8 శాతం నుంచి 8.2 శాతానికి పెంచింది.

సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసిక (క్యూ2) వృద్ధి రేటును సైతం 7.6 శాతం నుంచి 8.1 శాతానికి పెంచింది. అలాగే, రెండో ముందస్తు అంచనాల్లో భాగంగా ఎన్ఎసఓ ఈ ఆర్థిక సంవత్సరం మొత్తానికి వృద్ధి రేటు అంచనాను సైతం 7.3 శాతం నుంచి 7.6 శాతానికి పెంచింది. అయితే, గత ఆర్థిక సంవత్సరం (2022-23) జీడీపీ వృద్ధి అంచనాను మాత్రం గతంలో ప్రకటించిన 7.2 శాతం నుంచి 7 శాతానికి తగ్గించడం గమనార్హం. ఎన్ఎసఓ గురువారం విడుదల చేసిన డేటా ప్రకారం.. ఈ క్యూ3లో వాస్తవిక జీడీపీ లేదా స్థిర ధరల (2011-12) ఆధారిత జీడీపీని రూ.43.72 లక్షల కోట్లుగా అంచనా వేశారు. 2022-23లో ఇదే త్రైమాసికానికి నమోదైన రియల్ జీడీపీ రూ.40.35 లక్షల కోట్లతో పోలిస్తే వార్షిక ప్రాతిపదికన 8.4 శాతం వృద్ధి నమోదైంది. ఇకపోతే, క్యూ3లో నామమాత్ర జీడీపీ లేదా ప్రస్తుత ధరల ఆధారిత జీడీపీని రూ.75.49 లక్షల కోట్లుగా అంచనా వేశారు.

2022-23 క్యూ3లో నమోదైన రూ.68.58 లక్షల కోట్ల నామినల్ జీడీపీతో పోలిస్తే 10.1 శాతం వృద్ధిని అంచనా వేశారు. కాగా, ఈ ఆర్థిక సంవత్సరం మొత్తానికి వాస్తవిక జీడీపీ రూ.172.90 లక్షల కోట్లకు చేరుకోవచ్చని అంచనా. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సవరించిన జీడీపీ రూ.160.71 లక్షల కోట్లతో పోలిస్తే 7.6 శాతం అధికమిది. కాగా, ఈసారి నామినల్ జీడీపీ రూ.293.90 లక్షల కోట్ల స్థాయికి పెరగవచ్చని అంచనా. 2022-23లో రూ.269.50 లక్షల కోట్ల నామినల్ జీడీపీతో పోలిస్తే 9.1 శాతం వృద్ధి చెందవచ్చని ఎన్ఎసఓ భావిస్తోంది.మూడో త్రైమాసికంలో 8.4 శాతం జీడీపీ వృద్ధి దేశ ఆర్థిక వ్యవస్థ సత్తాను ప్రదర్శించింది. దేశం వేగంగా వృద్ధి చెందడంతో పాటు 140 కోట్ల మంది దేశవాసులు మెరుగైన జీవనం గడిపేందుకు, వికసిత్ భారత సృష్టికి ప్రభుత్వం కృషిని కొనసాగిస్తుంది.గత ఆర్థిక సంవత్సరంలో కొన్ని త్రైమాసికాల జీడీపీ వృద్ధి అంచనాలను తగ్గించడమే ఈసారి జీడీపీ గణాంకాలు మెరుగ్గా కన్పిస్తుండటానికి ప్రధాన కారణం. ఆర్థిక వ్యవస్థలో కార్యకలాపాల జోరు అంచనాలను మించిన నేపథ్యంలో ఆర్‌బీఐ కీలక వడ్డీ రేట్లను దీర్ఘకాలంపాటు గరిష్ఠ స్థాయిల వద్దే కొనసాగించవచ్చు. ఆర్‌బీఐ కఠిన పరపతి విధానంలో వచ్చే ఆరు నెలల వరకు మార్పు ఉండకపోవచ్చు.




# క్వింటా పసుపు రూ.15,025

**నిజామాబాద్, ఫిబ్రవరి 29 (అక్షరం న్యూస్):** నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో పసుపు ధర రోజురోజుకూ పెరుగుతోంది. గురువారం బద్దం సంతోష్ అనే రైతు అనే రైతు తీసుకొచ్చిన పసుపు రికార్డు స్థాయిలో క్వింటా రూ.15,025లు పలికింది. ఈ సీజన్‌లో ఇదే అత్యధిక ధర. అయితే సంతోష్ క్వింటాలున్నర పసుపు తీసుకురాగా దానికి మాత్రమే ఈ ధర లభించింది. మిగిలిన రైతుల పసుపు క్వింటా రూ.8 వేల నుంచి రూ.11,500 మధ్య ధర పలికింది. కొంతమందికి రూ.14,611 వరకు ధర పలికింది. కాగా, గురువారం మార్కెట్‌కు మొత్తం 7,500 క్వింటాళ్ల పసుపు అమ్మకానికి వచ్చింది. మార్కెట్‌లో సరాసరి మోడల్ రేటు ప్రకారం ధర వస్తుందని కార్యదర్శి వెంకటేశం తెలిపారు.

# భారత్‌లో 13,874చిరుతలు



దేశంలో చిరుతల సంఖ్య(అంచనా) పెరిగింది. 2018లో దేశ వ్యాప్తంగా 12,852 చిరుతలుండగా 2022 నాటి ఆ సంఖ్య 13,874కు చేరుకున్నది. అయితే శివాంక్ కొండలు, గంగా, బ్రహ్మపుత్ర పరీవాహక ప్రాంతాల్లో మాత్రం చిరుతల సంఖ్య తగ్గింది. కేంద్ర పర్యావరణ శాఖ గురువారం విడుదల చేసిన ‘భారత్‌లో చిరుతల స్థితి’ నివేదికలో ఈ విషయాలను వెల్లడించారు.

అత్యధిక చిరుతలు ఉన్న రాష్ట్రాలు

3,907 మధ్యప్రదేశ్,1,985 మహారాష్ట్ర,1,879 కర్ణాటక

1,070 తమిళనాడుఅత్యధిక చిరుతలున్న టైగర్ రిజర్వ్‌లు

నాగార్జునసాగర్ శ్రీశైలం– ఏపీ,పన్నా– మధ్యప్రదేశ్,సాత్పూరా–మధ్యప్రదేశ్

# నేటి నుంచి ధరణి సదస్సులు

మార్గదర్శకాలు కూడా జారీ చేశారు. తహసీల్దార్, ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్లు, కలెక్టర్ల ఆధ్వర్యంలో కమిటీలను ఏర్పాటు చేశారు. మార్చి 1 నుంచి 9 వరకూ అన్ని జిల్లాల్లో సదస్సులు నిర్వహించనున్నారు. ఈ మేరకు కలెక్టర్లకు సీసీఎల్ఏ కమిషనర్ మార్గదర్శకాలు విడుదల చేశారు. ఏ స్థాయి అధికారికి ఎలాంటి అధికారాలు ఉంటాయో మార్గదర్శకాల్లో వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తం గా 2,45,037 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి. పట్టాదారు పాసుపుస్తకాల్లో డేటా కరెక్షన్ కోసం ధరణిలో లక్షకుపైగా అప్లికేషన్లు వచ్చాయి. వీటన్నింటినీ పరిష్కరించేందుకు ప్రత్యేక డ్రైవ్ అవసరమని భావించిన ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. దరఖాస్తు దారుల ఫోన్ నెంబర్లకు వాట్సాప్ ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం వెంటనే చేరవేయాలి అని ఆదేశాల్లో పేర్కొంది. అప్లికేషన్లను క్లియర్ చేసే ముందు ప్రభుత్వ రికార్డులో వాటి వివరాలను తప్పనిసరిగా చెక్ చేయాలని ప్రభుత్వం సూచించింది. ఈ నెల 24న ధరణిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన రివ్యూలో కీలకమైన చర్చ జరిగింది. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న అప్లికేషన్లను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. ఆధార్ నెంబర్ మిస్ మ్యాచ్, రైతుల పేర్లు తప్పుగా ప్రచురించబడి ఆగిపోయిన దరఖా స్తులు, ఫొటో మిస్ మ్యాచ్ వంటి పెండింగ్ అప్లికేషన్లను సత్వరమే పరిష్కరించాలని, సరిచేసిన దరఖాస్తుల వివరాలు ఆన్లైన్ చేయాలని సూచించారు. ప్రభుత్వ భూముల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, అసైన్డ్ భూముల సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. టైం లైన్ విధించి ఆ లోపు పెండింగ్ అప్లికేషన్లను క్లియర్ చేయాలని ఆదేశించారు. వెంటనే ఆన్లైన్లో అప్డేట్ చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. దీంతో గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి.

# 11,062 పోస్టులతో మెగా డీఎస్సీ

**దరఖాస్తు, ఫీజు..**

- మార్చి 4 నుంచి దరఖాస్తుల స్వీకరణ
- ఏప్రిల్ 3 చివరి తేదీ
- దరఖాస్తు ఫీజు రూ.1000గా నిర్ణయించారు. దీనిని ఆన్ లైన్లో చెల్లించాల్సి ఉంటుంది.
- గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవద్దు.

**ఏజ్ లిమిట్..**

- 18 నుంచి 46 సంవత్సరాల మధ్య వయస్కులు అర్హులు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ లకు ఐదేళ్ల సడలింపు
- వికలాంగులకు 10 ఏండ్ల వరకు సడలింపు
- “ ఎక్స్ సర్వీస్ మెన్స్ కు మూడేళ్ల సడలింపు
- ఐదేండ్ల కన్నా ఎక్కువ సర్వీస్ ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు దరఖాస్తుకు అర్హులు

**ఆన్ లైన్ పరీక్ష..**

తొలిసారిగా డీఎస్సీని సీబీఆర్టీ (కంప్యూటర్ బేస్డ్ రిటెనెస్ట్) పద్ధతి ద్వారా ఎగ్జామ్ నిర్వహించనున్నారు. ఇందుకోసం 11 సెంటర్లు ఏర్పాటుచేశారు.

1. మహబూబ్ నగర్
2. రంగా రెడ్డి
3. హైదరాబాద్
4. మెదక్
5. నిజామాబాద్
6. ఆదిలాబాద్
7. కరీంనగర్
8. వరంగల్
9. ఖమ్మం
10. నల్గొండ
11. సంగారెడ్డి

**పోస్టులు..**

- సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ)లు – 6,508
- స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) – 2,629
- లాంగ్వేజ్ పండిట్ – 727
- పీఈటీలు – 182

**ప్రత్యేక కేటగిరీలో..**

- స్కూల్ అసిస్టెంట్లు పోస్టులు – 220
- ఎస్జీటీ పోస్టులు – 796

# మెట్రో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పెట్టండి

తెలంగాణ రాష్ట్రంలో మెట్రో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పెట్టండి. అవసరమైన భూమి, ఇతర వనరులు, సహకారం ప్రభుత్వ పక్షాన అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

గురువారం సచివాలయంలో భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ కంపెనీ సీఎండి శంతను రాయ్ బృందంతో డిప్యూటీ సీఎం సమావేశం అయ్యారు. %దీజుమీ% కంపెనీ బేస్ ఎక్కడ, ఏ ఏ రంగాల్లో పెట్టుబడులు, ఉత్పత్తులు సృష్టిస్తుందో అడిగి తెలుసుకున్నారు.

మెట్రో రైల్ కోచ్ లు, రక్షణ, మైన్స్ వంటి రంగాల్లో తమ కంపెనీ పని చేస్తుందని సీఎండీ శంతను రాయ్ డిప్యూటీ సీఎం వివరించారు. బెంగళూరు కేంద్రంగా తమ కంపెనీ పని చేస్తుందని, రక్షణ రంగానికి సంబంధించి కేరళ రాష్ట్రంలోని పాలక్కడ్‌లో, సింగరేణిలో ఎర్త్ మూవర్స్ రంగాల్లో పనిచేస్తున్నట్టు వివరించారు. హైదరాబాద్‌లో ప్రాంతీయ కార్యాలయం ఉన్నట్టు తెలిపారు. హైదరాబాద్‌లో మెట్రో విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నందున తాము రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నట్టు %దీజుమీ ,జవీణ% తెలిపారు.

మెట్రో కోచ్ ఫ్యాక్టరీల తయారీలో ఇతర కంపెనీలకు %దీజుమీ%కు ఉన్న తేడా ఏంటి? ధరలు, నాణ్యత వంటి అంశాల్లో మీకు ఉన్న ప్రత్యేకత ఏంటో కంపెనీ లెటర్ పై వివరించాలని తెలిపారు.సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా %ఎవఎశ్రీ% కంపెనీ మెట్రో కోచ్ నమూనాను కంపెనీ సీఎండి శంతను రాయ్ బృందం డిప్యూటీ సీఎంకు అందజేసింది.

## ప్రజా ఆరోగ్యం పై రాష్ట్ర సర్కారు ప్రత్యేక దృష్టి....!

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.
ఏరియా ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్యులతో ప్రత్యేక సమావేశం.
ఇటీవల మోకాలి కీలుమార్పిడి శాస్త్ర చికిత్స నిర్వహించిన వైద్యులను అభినందించిన ప్రభుత్వ విప్.
ప్రజా ఆరోగ్యం పై రాష్ట్ర సర్కారు ప్రత్యేక దృష్టి సారించిందని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ అన్నారు..





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి – 29 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని గురువారం రోజున ఏరియా ఆస్పత్రిలో వైద్యులచే సమావేశం నిర్వహించారు.. ఇటీవల ఆస్పత్రిలో మోకాలి శాస్త్ర చికిత్స నిర్వహించిన అభినందిస్తూ, బాధితులను వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు..రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట అన్నారు. వేములవాడ ఆసుపత్రిలో మోకాలి కీలు మార్పిడి శాస్త్ర చికిత్స నిర్వహించడం మన ఆస్పత్రికి ఎంతో గర్వకారణం అన్నారు..ఆస్పత్రిలో వైద్య సిబ్బంది కొరత ఉందని తమ దృష్టికి వచ్చిందని త్వరలోనే పూర్తిస్థాయి సిబ్బందిని నియమిస్తామన్నారు. ఈ ప్రాంత ప్రజలకు అవసరమయ్యే అన్ని సేవలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు..ఆస్పత్రికి వచ్చే వారిని ప్రేమగా పలకరిస్తూ వారికి మనోధైర్యం కల్పించాలని తెలిపారు.. ఆసుపత్రిని 100 పడకల నుండి సామర్థ్యం పెంపు దిశగా ఆలోచన చేస్తున్నామని తెలిపారు..పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వ ఆసుపత్రులు ఎల్లవేళలా కృషి చేస్తానయని,పేద ప్రజలు అప్పుచేసి వైద్య చికిత్సకు వెళ్లకుండా వారికి మరోసారి కల్పిస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంచడం జరిగిందని గుర్తు చేశారు.

## రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా అజయ్ బాబు బాధ్యతల స్వీకరణ




**జ్యోతి నగర్ ఫిబ్రవరి 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్.**
రామగుండం నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్గా జి అజయ్ బాబు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఎన్టిపిసి పోలీస్ స్టేషన్లోని రామగుండం సర్కిల్ కార్యాలయంలో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు నిజామాబాద్ జిల్లాలో టాస్కోర్స్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్గా పనిచేసిన ఆయనకు రెండు రోజుల క్రితం రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బదిలీ అయింది ఈ మేరకు ఆయన గురువారం సి పి కి రిపోర్ట్ చేసి పదవి బాధ్యతలు తీసుకున్నారు ఇటీవలనే 15 రోజుల క్రితం రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన ప్రవీణ్ కుమార్ హఠాత్తుగా బదిలీ అయ్యారు. పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఆయనను బదిలీ చేశారు

### నూతన డిపిఆర్ఓ శ్రీధర్ కు సన్మానం... శుభాకాంక్షలు...!

**జె.ఎస్.ఎస్.యూనియన్ వేములవాడ ప్రెస్ క్లబ్ సభ్యులు.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి – 29 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా పౌర సంబంధాల అధికారిగా వంగరి శ్రీధర్ ఇటీవల భాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో గురువారం జర్నలిస్టుల సంక్షేమ సంఘం యూనియన్ వేములవాడ ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి,రాజన్న లడ్డూ ప్రసాదం అందజేసి,శుభాకాంక్షలు తెలియజేశారు.డీపీఆర్ఓ ను కలిసిన వారిలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వొద్యాల వేణు, ఉపాధ్యక్షులు భోగ మధు, కదిరె మహిపాల్, ప్రధాన కార్యదర్శి గజ్జెల శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శి వంగరి మహేష్,కోశాధికారి దురిశేటి నాగరాజు,కార్యవర్గ సభ్యులు పెంతల సంపత్,సుదర్శన్, ఉన్నారు.

## ఇంటర్ పరీక్ష సమయం లో అదనముగా ప్రత్యేక బస్సులు నడపాలి

**–ఆర్టీసీ డిఎంకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్న కంచర్ల రవి గౌడ్**



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఫిబ్రవరి 29 (అక్షరం న్యూస్): ఇంటర్ మీడియట్ పరీక్ష సమయంలో అదనముగా ప్రత్యేక బస్సులు నడపాలని బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ సిరిసిల్ల ఆర్టిసి డీ.ఎం కు ఇచ్చిన వినతి పత్రం పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు వున్నందున వారి కోసం ప్రత్యేక బస్సులు నడుపాలని విద్యార్థులకు ఉదయం పూట మరియు పరీక్షలు అయిన తర్వాత విద్యార్థులు తమ ఇళ్లకు వెళ్ళడానికి వారి కోసం సమయానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయలని అన్నారు. అంతేకాకుండా మన జిల్లా వ్యాప్తంగా వున్న ప్రతి గ్రామాల్లో విద్యార్థులు కనపడితే బస్సును అపే విధంగా ప్రతి ఒక్క డ్రైవర్ కండక్టర్ బస్సుని ఆపాలని కోరారు. ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేయాలని వారి బంగారు బాటకు సహకరించాలని పరీక్షలు ఉన్నన్ని రోజులు ప్రత్యేక బస్సులు వేయాలని అన్నారు. దీనికి గాను డిపో మేనేజర్ స్పందించి అనుకూల టైం లో బస్సులు నడిపిస్తమని హామీ ఇచ్చారని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డి.ఎం కు భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నాయకులు నవీన్, రుద్రవెని సుదీప్, పోతర్ల వంశీ, పొతర్ల గణేష్, కరుణాకర్, సందీప్, నవీన్, జగన్, నరేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల పట్టణంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్

**–కాంగ్రెస్ పార్టీ సొంత గూటికి చేరుకున్న ఆరవ వార్డు కౌన్సిలర్**



**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఫిబ్రవరి 29 (అక్షరం న్యూస్):**
సిరిసిల్ల పట్టణం కెటిఆర్ ఇలాకాలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరవ వార్డు కౌన్సిలర్ గుండ్లపల్లి రామానుజం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తన సొంత గూటీ అయిన కాంగ్రెస్ పార్టీలో 500 మందితో సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా రామానుజం మాట్లాడుతూ గత 15 సంవత్సరముల నుండి బిఆర్ఎస్ పార్టీలో ఉన్నానని పార్టీలో ఆ నలుగురే పెత్తనం చెలాయిస్తు వారు నన్ను చిన్నచూపు చూస్తూ పట్టించుకోలేదని ఆర్థికంగా మానసికంగా ఎంతో నష్టపోయానని ఆరోపించారు.

## సిరిసిల్ల పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఫిబ్రవరి 29 (అక్షరం న్యూస్):**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెగా డీఎస్సీ 11062 ఉద్యోగాలను ప్రకటించిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సాయి ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి సిరిసిల్ల పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ సిరిసిల్ల నియోజకవర్గం అధ్యక్షుడు అల్లం సాయి పటేల్, కోనరావుపేట మండల ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు రాజూరి వెంకటేష్, సిరిసిల్ల టౌన్ జనరల్ సెక్రెటరీ గజంబీకర్ రాంప్రసాద్, శ్రీధరచిప్ప సాగర్, వెంకటేష్, నవీన్, ఆకాష్, సాయి తేజ, వివేక్, ధనుష్ పాల్గొన్నారు.

## ఆక్సిడెంటులో గాయపడిన బాధితుడికి 10వేల ఆర్థికసాయం అందజేత....!

### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి – 29 (అక్షరం న్యూస్):**
సిరిసిల్ల పట్టణానికి చెందిన అజిత్ వ్యక్తి సిరిసిల్ల పాత బస్టాండులో పండ్ల బండి తోపుకుంటూ వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న క్రమంలో ఇతనికి కాలు,పక్కబొక్కలు మరియూ చెయ్యి విరగడం జరిగడంతో 3 ఆపరేషన్లు చేయాల్సి ఉంటుందని డాక్టర్లు చెప్పడంతో నిరుపేద కుటుంబానికి చెందిన అజిత్ కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు వారికి సమాచారం అందించడంతో వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా అన్ని గ్రూపులలో పోస్టు చేయడంతో దాతలు మానవతా దృక్పథంతో స్పందించి 7670/– రూపాయలు అందించడంతో ట్రస్టు ద్వారా కొంత కలిపి బుధవారం రోజున అజిత్ కుటుంబ సభ్యులకు 10వేల రూపాయల చెక్కు అందజేయడం జరిగిందని, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్, చల్లా సత్తయ్య, గుమ్మడి కుమార్, సగ్గు రాహుల్, వీరగొని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మేమెంతో.. మా వాటా అంతా...!

**జనాభా లెక్కలు తేల్చి, బీసీలకు న్యాయం చేయాలి**

**సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి**

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 29 (అక్షరం న్యూస్):**

మేమెంతో.. మా వాటా అంతా.. అనే నినాదంతో జనాభా లెక్కలు తేల్చి బీసీలకు న్యాయం చేయాలని సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో దామాషా పద్ధతి ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ తో నవ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో చలో వంగర కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం మండలంలోని వంగర గ్రామంలో పీవీ ఇంటి ఆవరణలో నిరాహార దీక్ష చేశారు. ఈ దీక్ష శిబిరానికి చాడ వెంకటరెడ్డి హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక పోరాటాల ద్వారానే రాజ్యాధికారంలో రిజర్వేషన్లు సాధ్యమవుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీల ఆశలను నిర్వీర్యం చేస్తుందని, జనాభా లెక్కలు తేల్చాల్సిన అవసరం ఉందన్నారు. జనాభా లెక్కల విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ వెనకడుగు వేస్తున్నారని, మండల కమిషన్ సిఫారసును ఎందుకు అమలు చేయడం లేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలోనూ స్థానిక అసెంబ్లీ ఎన్నికల్లో 35 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయబడలేదని వ్యాఖ్యానించారు. దేశంలో కులగనన తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమాషా ప్రకారం రిజర్వేషన్లు రూపొందించి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల మధుసూదన్, మంచాల వెంకటస్వామి, రామోజీ, రాజన్న, విక్రమ్ పటేల్, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.



## ఓటరు జాబితా పక్కాగా రూపొందించాలి

**కలెక్టర్ అనురాగ్ జయంతి**



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఫిబ్రవరి 29 (అక్షరం న్యూస్)**
ఓటరు జాబితా పక్కాగా రూపొందించడమే లక్ష్యమని కలెక్టర్ అనురాగ్ జయంతి ఈరోజు గంభీరావుపేట పర్యటనలోతెలిపారు.ఓటరు జాబితాలో డబుల్ ఎంట్రీ,చనిపోయిన వారి ఓట్ల తొలగింపును కలెక్టర్ అనురాగ్ జయంతి గురువారం గంభీరావుపేటలోని 61,62,63 పోలింగ్ స్టేషన్ల (పీఎస్)పరిధిలో ఓటర్ జాబితా ఇంటి నంబర్ల వారీగా స్వయంగా తనిఖీ చేశారు.ఓటర్ల ఓటరు గుర్తింపు కార్డులను పరిశీలించి,ఆన్లైన్, వాటి వివరాలను తనిఖీ చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో డబుల్ ఎంట్రీలు,చనిపోయిన వారి ఓట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. జాబితా నుంచి ఓటరును తొలగించే ముందు బీ.ఎల్.ఓ.లు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తిరిగి పరిశీలించిన పిదప మాత్రమే తొలగించాలని,ఓటర్ల పూర్తి వివరాల పై అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు.బూత్ స్థాయి అధికారులను తహసిల్దార్ లు ప్రతి రోజూ పర్యవేక్షించాలని,రోజు ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ఇంటింటి సర్వే నిర్వహించి పోలింగ్ కేంద్రాల వారిగా ఉన్న ఇండ్ల సంఖ్య,సర్వే చేసిన ఇండ్లు,కొత్తగా నమోదు చేయాల్సిన ఓటర్లు,శాశ్వతంగా తొలగించిన ఓటర్లు,డూప్లికేట్ ఓట్లు, ఓటరు కార్డు లో సవరణలు మొదలగు అంశాల పై నివేదికలను ఈ.ఆర్.ఓ నెట్ ద్వారా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే ద్వారా సేకరించిన వివరాలను బి.ఎల్.ఓ యాప్ లో నమోదు చేసేలా చూడాలని అన్నారు.
ఓటరు జాబితా లో ఒక ఇంటిలో 6 కంటే అధికంగా ఓట్లు ఉంటే ప్రత్యేకంగా పరిశీలించి ధృవీకరించాలని కలెక్టర్ సూచించారు.ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు అందరూ ఒకే పోలింగ్ స్టేషన్ లో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఓటరు జాబితాలో మార్పులు,చేర్పులు నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో లో స్థానిక తహసీల్దార్ భూపతి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, ఎం.పి.డి. ఓ .రాజేందర్ , బి.ఎల్. ఓ .లు , తదితరులు పాల్గొన్నారు.

## సూరంపల్లి రామారావును పరామర్శించినమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 29 (అక్షరంన్యూస్)**
గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసి గాయపరిచిన కొనిజర్ల మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు సూరంపల్లి రామారావును కిమ్స్ హాస్పిటల్ లో రెవిన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. నిందితులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఖమ్మం సీపీ కి ఆదేశాలు

## ఓసిపీ2లో పలు అభివృద్ధి పనుల ప్రారంభంలో సిఎండి బలరాం

**ఐఆర్ఎస్‌తో పాల్గొన్న జనక్ ప్రసాద్.**



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ ఫిబ్రవరి 29/ అక్షరం న్యూస్:**
ఒసిపి–2 లో రెండు సైజ్లార్లు మెషీన్లు, ఎఎల్పి లో 3 సీమ్ ప్రారంభోత్సవంలో సింగరేణి సి%డ%ఎండి బలరాం నాయక్ తో కలిసి పాల్గొన్న ఐన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్. గురువారం తేదీ 29–2–24 గురువారం ఆర్ జి–3 ఏరియా లో ఉన్న ఒసిపి–2 కి సంబంధించిన రెండు సైజ్లార్లు మెషీన్లలను అదే ఏరియా కి సంబంధించిన ఎఎల్పి లో 3 సీమ్ ప్రారంభోత్సవంలో విశిష్ట అతిథులుగా హాజరైన ఐన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ .. సింగరేణి లో జనవరి 3 న సి%డ%ఎండి గా బాధ్యతలు చేపట్టిన బలరాం నాయక్ గడిచిన 2 నెలలలో ఎన్నో వినూత్న కార్యక్రమాలు చెప్పటారని దాని వల్ల సింగరేణి కార్మికులకు వారి పై ఒక నమ్మకం ఏర్పడిందని వారు కొత్త బొగ్గు గనుల ప్రారంభం కోసం కృషి చేస్తున్నారని 40 వేల మంది ఉన్న కార్మికులను కొత్త బొగ్గు గనుల ఏర్పాటు చేయటం ద్వారా 60 వేలకు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని . మనం ఉత్పత్తి చేసే బొగ్గు ఎన్ టి పి సి కే కాకుండా అనేక రాష్ట్రాలకు విద్యుత్ ఉత్పత్తి కోసం ఉపయోగపడుతుందని అంతే కాకుండా పక్క రాష్ట్రం లో ఉన్న నైని బొగ్గు బ్లాక్ క్యాప్టీవ్ మైన్ కింద కి వస్తుందని అక్కడ మనం బొగ్గు ఉత్పత్తి చేసి అమ్మలేమని కేవలం కరెంట్ ఉత్పత్తి కోసం ఉపయోగించవచ్చు అని బలరాం సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సహకారం తో 12000 వేల కోట్ల పెట్టుబడి తో అక్కడ 2400 మెగా వాట్స్ కరెంట్ ఉత్పత్తి చేస్తే 1000 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని అన్నారు. అనంతరం ఇటీవల కాలంలో వెలువడిన ఎక్స్టార్నల్ నోటిఫికేషన్ లో మైనింగ్ స్టాఫ్ , క్లరికల్ స్టాఫ్ రిక్రూట్మెంట్ లో ఇంటర్నల్ అభర్తులకి అవకాశం కల్పించాలని మెమొరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు పి.ధర్మపురి , కాంపెల్లి సమ్మయ్య , వంగ లక్ష్మీపతి గౌడ్ , వికాస్ కుమార్ యాదవ్ , కోట రవీందర్ రెడ్డి , సదానందం , యట్టం కృష్ణ , పోచయ్య , అంజేనేయులు , కుమారస్వామి , కొమురయ్య , మహేష్ బాబు , శ్రీనివాస్ , స్థానిక ఐన్టియుసి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .



# ఆర్జీ-3 ఏ.పి.ఏ ఏరియాల్లో పర్యటించిన:సి.ఎం.డి

**అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గనిలో 3-సీమ్ పంచ్ ఎంట్రీలను..**

**ఓ.సి.పి -2 లో కోల్ సైజర్స్ ను ప్రారంభించారు.**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 29/అక్షరం న్యూస్:**

సింగరేణి సంస్థలో నూతన టెక్నాలజీ గల యంత్రాలను ఉపయోగించి సంస్థ నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ అన్నారు.గురువారం ఆయన ఆర్జీ-3,ఏ.పి.ఏ ఏరియా లో జరిగిన కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు ఓ.సి. పి-2 ఉపరితల గని లో 24 కోట్ల తో కొనుగోలు చేసి,అమర్చిన రెండు ప్రైమరీ కోల్ సైజర్స్ యంత్రాలను ప్రారంభించారు.అలాగే ఏ.ఎల్.పి గని 3 సీమ్ డెవలప్మెంట్ కోసం పంచ్ ఎంట్రీల పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో అతిపెద్ద భూగర్భగని అయినటు వంటి అడ్రియాల లాంగ్ వాల్,ఉపరితల గనులలో అత్యుత్తమ టెక్నాలజీ గల ఆర్ జి ఓసి -2 గనులలో నూతన టెక్నాలజీ గల యంత్రాలను ఇస్తున్నామని, ఇలాంటి అత్యుత్తమ టెక్నాలజీ లను వినియోగించి నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని,విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని అందరము కలిసికట్టుగా పనిచేసే బొగ్గు ఉత్పత్తి,రవాణాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 77 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి కావలసిన ప్రణాళికలను, చర్యలను చేపట్టాలని సూచించారు.అలాగే ఉద్యోగుల సంక్షేమ విషయంలో సంక్షేమ విషముల కూడా వెనుకాడేది లేదని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్, పా) ఎన్.

వి.కే. శ్రీనివాస్, డైరెక్టర్ (ఇ, ఎం) డి.సత్య నారాయణ రావు,ఎ.ఐ.టి.యు.సి ప్రెసిడెంట్ వి.సీతారామయ్య, ఐ.ఎన్.టి.యు.సి సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ నరసింహులు, సేఫ్టీ జీఎం కే.గురవయ్య,అర్జీ -3 జీఎం ఎస్.సుధాకర రావు,ఎ పి ఏ జీ.ఎం



కే.వెంకటేశ్వర్లు,జీ.ఎం అర్జీ1 సి. హెచ్. శ్రీనివాస్, జీ.ఎం అర్జీ 2 ఎల్.వి.సూర్య నారాయణ ప్రాజెక్ట్ అధికారులు ఎన్.రాధా కృష్ణ, కే.నాగేశ్వర రావు లతో పాటు వివిధ విభాగాల అధిపతులు,అధికారులు,యునియాన్ నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రాంత నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించడమే లక్ష్యం గా సీఎండీ బలరాం నాయక్ చేస్తున్న కృషి అభినందనీయం.

**ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్.**

**ఎమ్మెల్యే అధ్వర్యంలో సీఎం ఆదేశాల మేరకు పారిశ్రామిక ప్రాంతంలో స్కిల్ డెవలప్మెంట్ విషయమై క్షేత్ర స్థాయి పరిశీలనలో సింగరేణి సీఎండీ బలరాం నాయక్.**





**గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి ఫిబ్రవరి 29 అక్షరం న్యూస్:-**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సహకారంతో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధ్వర్యంలో గురువారం గోదావరిఖని పట్టణంలోని తిలక్ నగర్ లో ఉన్న సింగరేణి పడావు పడ్డ పాత బిల్డింగ్ ని పూర్తిస్థాయిలో పరిశీలించిన సింగరేణి సిఎండి బలరాం నాయక్. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ విజ్ఞప్తి మేరకు పారిశ్రామిక ప్రాంతంలో ఎంతో మంది యువకులు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నటువంటి సందర్భంలో వారి భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా సింగరేణి వారి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించే విధంగా సిఎండి బలరాం నాయక్ పడావుపడ్డ పాత బిల్డింగ్ ని పూర్తిస్థాయిలో అధునికరించి ఎవరైతే నిరుద్యోగులుగా పారిశ్రామిక ప్రాంతంలో యువతకు ఉపాధి చూపే విధంగా స్కిల్ డెవలప్మెంట్ పై అవగాహన పెంపొందింప జేసి ఉపాధి చూపే విధంగా మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని బలరాం నాయక్ తెలిపారు.అనంతరం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సింగరేణి సీఎండి బలరాం నాయక్ గురువారం రాత్రి 9 గంటలసమయం కావస్తున్న చీకటి పడిందని అలసత్వం ప్రదర్శించకుండా సహృద్భావంతో స్థానిక పారిశ్రామిక ప్రాంత నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించి ఉపాధి చూపే విధంగా మా శాయశక్తుల పూర్తిస్థాయిలో సహకరిస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం చాలా మంచి శుభ పరిణామమని త్వరలోనే సింగరేణి అధ్వర్యంలో ఒక బిల్డింగ్ అదునికరించి ఒక మంచి వాతావరణాన్ని ఏర్పాటు చేసి భవిష్యత్తులో నిరుద్యోగులకు ఉపాధి చూపే విధంగా సింగరేణి వారి సహకారంతో పారిశ్రామిక ప్రాంతాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. ఎమ్మెల్యే తో పాటు సీఎండీ బలరాం నాయక్,ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్,కార్పొరేటర్లు ఆయా విభాగాల అధ్యక్షులు నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వరావు



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 29 (అక్షరంన్యూస్)**

ఖమ్మం మెడికల్ కాలేజీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు ద్రుమతారు కన్సల్టెన్సీ వారు వ్యవసాయ శాఖ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ని, కల్సి, ఖమ్మం జిల్లాలో చేపట్టే మెడికల్ కాలేజీ శాశ్వత భవన నిర్మాణాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఇప్పటికే మెడికల్ కాలేజీలో మొదటి విధ్య సంవత్సరము ఆరంభించబడి నందున, ఈ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని అధే విధంగా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు.ప్రస్తుతం మెడికల్ కాలేజీ నిర్వహణకు పాత కలెక్టరేట్ భవనాన్ని వాడుతున్నరని, కొత్త భవన నిర్మాణానికి 5 ఎకరాలు స్థలం అందుబాటులో ఉన్నదని మెడికల్ కాలేజీ భవనము వసతి గృహము, ప్రిన్సిపాల్ క్వార్టర్స్ నిర్మాణాలు ప్రస్తుతము చేపట్టుచున్నామని

సంస్థ ప్రతినిధులు తెలుపగా, జిల్లా కలెక్టర్, ఖమ్మం ని సంప్రదించి, భవిష్యత్తు అవసరాలకు సరిపడ నిర్మాణాలు అనగా రెసిడెంట్ డాక్టర్స్ మరియు భోధన సిబ్బంది వసతి గృహాలు మరియు మెడికల్ కాలేజీ అనుబంధ భవన నిర్మాణాలు, వీటన్ని%శీ%టినీ పరిగాణలోనికి తీసుకొని అందుబాటులో ఉన్న స్థలవైశాల్యమును బట్టి పుర ప్రముఖుల అభిప్రాయాలను సేకరించి నిర్ణయం తీసుకొని ఆధునిక హంగులతో విశాల ప్రదేశంలో నిర్మాణం జరగాలని రాష్ట్రములోని

ఒక ప్రముఖ వైద్య కళాశాలగా ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలను రూపొందించాలని వారిని ఆదేశించారు.

## తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలి : కమిషనర్ బీ.శరత్‌చంద్ర

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 29/ అక్షరం న్యూస్ :**

తడి పొడి చెత్తను ప్రజలు మున్సిపల్ సిబ్బందికి అందించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్‌చంద్ర సూచించారు. గురువారం కమీషనర్ బి.శరత్ చంద్ర 10, 11, 12 డివిజన్లలో తడి పొడి చెత్త సేకరణను పరిశీలించి, శానిటేషన్ జవాన్లను 100 శాతం చెత్త సేకరించే విధంగా పనిచేయాలని ఆదేశించారు. 11 వి డివిజన్ లో స్వీపింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్ , శానిటరీ జవాన్లు, స్వచ్ఛ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## బీజేఎంసీలో మున్సిపల్ సిబ్బందితో కౌన్సిల్ సమావేశం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 29/ అక్షరం న్యూస్ :**

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శరత్ చంద్ర అధ్యక్షతన కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ విభాగముల అధికారులు వారి ప్రోగ్రెస్ రిపోర్ట్ తీసుకొని చేర్చారు, ఆర్థిక సంవత్సరం చివరి మాసం కావడంతో అధికారులు, సిబ్బంది అందరూ అస్తి పన్ను వసూలు భాగస్వామ్యం కావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని విభాగముల సహాయకులు, వార్డు అధికారులు, సూపర్ వైజర్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, శానిటరీ జవాన్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్ లు ఈ సమీక్ష సమావేశములో పాల్గొన్నారు.

## రాయితీతో ఆస్తి పన్ను చెల్లింపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కమిషనర్ శరత్ చంద్ర

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 28/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రజలు ప్రభుత్వం ప్రకటించిన ఆస్తి పన్ను అపరాధ రుసుము 90 శాతం రాయితీతో చెల్లించాలని కమిషనర్ శరత్‌చంద్ర సూచించారు. ఈ మేరకు ఆయ నమాట్లాడుతూ తెలంగాణ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ జీవో నెంబర్ 101 ద్వారా ఆస్తిపన్ను పేరుకుపోయిన బకాయి అపరాధ రుసుము 90 శాతం మాఫీతో కేవలం 10 శాతం అపరాధ రుసుము మాత్రమే చెల్లించేందుకు చివరి గొప్ప అవకాశం కల్పించడం అయ్యిందన్నారు.

## కొంగు బంగారం పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 29: ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం మాజీ హెడ్ ప్రొఫెసర్ సూర్యాధనంజయ్ రచించిన 'కొంగు బంగారం పుస్తకాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కఆవిష్కరించారు. గిరిజన కుంభమేళాగా పిలువబడే సమ్మక్క సారలమ్మ జాతర చరిత్ర, ప్రాశస్త్యం, ఆదివాసీ గిరిజన సంప్రదాయాలపై పరిశోధనా దృష్టితో ఈ పుస్తకాన్ని ప్రొఫెసర్ సూర్యాధనంజయ్ రచించారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి చెందిన సమ్మక్క సారలమ్మ చరిత్ర గురించి ప్రపంచానికి తెలియజేసేందుకు ఈ గ్రంథం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రకృతి ఆరాధకులైన ఆదివాసీల సంస్కృతి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలైన సమ్మక్క, సారలమ్మల గురించి బయటి ప్రపంచానికి తెలిసింది చాలా తక్కువ అని అన్నారు. వారి చరిత్ర, సంప్రదాయాల గురించి రచించినైట్లైతే ఆదివాసీల చరిత్ర, సంప్రదాయాలను ప్రపంచానికి తెలిపినట్లేనని మంత్రి తెలిపారు.రచయితను అభినందించారు. ఇలాంటి రచనలు మరిన్ని రావాల్సిన అవసరం ఉందని అన్నారు. జాతరను జాతీయ ఉత్సవంగా గుర్తించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

## బాలిక నగ్న చిత్రాలు పంపించి..



బేగంపేట్ ఫిబ్రవరి 29: ఓ బాలిక నగ్న చిత్రాలను ఆమె తండ్రికి పంపించి డబ్బులు డిమాండ్ చేస్తున్న యువకుడికి నాంపల్లి 12వ మెట్రోపాలిటన్ న్యాయస్థానం మూడేండ్ల జైలు శిక్షతో పాటు 5వేల జరిమానా విధించింది.బేగంపేట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బేగంపేట్ శ్యామ్‌లాల్ బిల్డింగ్ ప్రాంతంలో ఉంటున్న వ్యక్తి కుమార్తెతో అదే ప్రాంతంలో ఉండే సురేశ్(21) చనువుగా ఉండి.. ఆమె నగ్న ఫొటోలను సేకరించాడు. వాటిని బాలిక తండ్రికి పంపించి డబ్బులు డిమాండ్ చేశాడు.బాధితుడు బేగంపేట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని పట్టుకున్నారు. న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో కోర్టు.. నిందితుడికి శిక్షను ఖరారు చేసింది.

## జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు

**జేఎన్‌జే సభ్యులు సహా అందరికీ లబ్ధి**

**నగరానికి నలువైపులా ఇళ్లు, ఇళ్ల స్థలాలు**

**మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్, ఫిబ్రవరి 29 (అక్షరం న్యూస్):**

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను ప్రభుత్వం త్వరలో పరిష్కరిస్తుందని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి తెలిపారు. రెండున్నర లక్షల చొప్పున చెల్లించి గడిచిన 17 ఏళ్లుగా నిరీక్షిస్తున్న జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను అందించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సుముఖంగా ఉన్నారని చెప్పారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాసరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సంఘాలు, ప్రతినిధులు, హౌసింగ్ సొసైటీ ప్రతినిధులతో త్వరలో సమావేశమై ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. హైదరాబాద్‌లో జర్నలిస్టులకు నగరానికి నాలుగు వైపుల స్థలాలను గుర్తించి ఎవరికి ఎక్కడ అనువైతే అక్కడే ఇచ్చేలా అవకాశాలను పరిశీలిస్తున్నట్టు తెలిపారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ దైనందిన సమస్యలతో జర్నలిస్టులు వృత్తిపరమైన నైపుణ్యతపై దృష్టి సారించలేకపోతున్నారని, మీడియా అకాడమీ వారిలో నైపుణ్యతను పెంచడానికి కృషి చేయాలన్నారు. అకాడెమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం అక్రిడిటేషన్, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల వంటి సమస్యలను సంబంధం లేకుండానే అకాడెమీకి అప్పగించడంతో ఇబ్బందులు ఎదురయ్యాయన్నార. సీనియర్ సంపాదకులు కె.రామచంద్రమూర్తి, సీఎం సీపీఆర్ఓ అయోధ్య రెడ్డి, ఏపీప్రభుత్వ సలహాదారు దేవులపల్లి అమర్, సీపీఐ నాయకులు డాక్టర్ కె.నారాయణ, పల్లా వెంకట్‌రెడ్డి, సియాసత్ ఎడిటర్ అమెర్ అలీఖాన్, ఏపీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్, టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన 'నిమిషం' నిబంధన

**సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోలేక ఆత్మహత్య**

**సాత్నాల ప్రాజెక్టులో దూకి ఇంటర్ విద్యార్థి సూసైడ్**

**ఘటనా స్థలంలో సూసైడ్ నోట్, రిస్ట్‌వాచ్ స్వాధీనం**



జైనథ్, ఫిబ్రవరి 29: ఇంటర్మీడియట్ పరీక్షల హాజరు విషయంలో ప్రవేశపెట్టిన నిమిషం నిబంధన విద్యార్థులకు శాపంగా మారింది. నిర్ణీత సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోకపోవడంతో బుధవారం పరీక్షల ప్రారంభం రోజే కొందరు విద్యార్థులను అధికారులు పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. దీంతో ఏడాదంతా కష్టపడి చదివి పరీక్ష రాయలేకపోయామని కన్నీళ్లు పెట్టుకుంటూ నిరాశతో వెనుదిరిగితే..

గురువారం జరిగిన ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షకు ఆలస్యంగా వచ్చిన ఓ విద్యార్థి ప్రాణాన్నే బలితీసుకున్నది. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం మాంగూర్లకు చెందిన శివకుమార్(17) ఆదిలాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఈసీ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అతనికి ఆదిలాబాద్ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాలలో సెంటర్ పడింది. గురువారం ఉదయం తెలుగు పరీక్ష రాయడానికి సొంతూరు నుంచి ఆటోలో 8.30 గంటలకు బయలుదేరాడు. ఆదిలాబాద్‌కు బస్టాండ్‌కు చేరుకునే సరికి 8.55 గంటలు అయింది.

9 గంటలకే పరీక్ష ఉండటంతో.. అక్కడి నుంచి పరీక్షా కేంద్రానికి వెళ్లే సరికి ఆలస్యం అవుతుందని తీవ్ర ఆందోళన చెందాడు. పరీక్ష రాయలేకపోయాననే మనస్తాపంతో వెనుదిరిగి సాత్నాల ప్రాజెక్టులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రాజెక్టు వద్ద సూసైడ్ నోట్, రిస్ట్ వాచ్, ఇతర వస్తువులు లభించాయి. ఇంటర్ పరీక్ష రాయకపోవడం చాలా బాధగా ఉందంటూ తండ్రి రామును ఉద్దేశించి సూసైడ్ నోట్ రాసి ఉంచాడు.ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ల సహాయంతో గాలించి మృతదేహాన్ని వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించారు. మృతుడి తల్లి టేకం పంచపుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పురుషోత్తం తెలిపారు. టేకం పంచపుల-రాము దంపతులకు ఇద్దరు కుమారులు. కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్నారు. పెద్ద కుమారుడు తల్లిదండ్రులతోపాటే కూలిపని చేస్తుండగా.. బాగా చదువుకుని ప్రయోజకుడవుతాడనుకున్న రెం డో కుమారుడు ఇలా అఘాయిత్యానికి పాల్పడటంపై తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## స్వగ్రామానికి వెళ్తున్నానంటూ.. ఇద్దరు పిల్లలతోసహా తల్లి అదృశ్యం



సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 29: స్వగ్రామానికి వెళ్తున్నానంటూ ఇరుగుపొరుగు వారికి చెప్పి.. తన ఇద్దరు పిల్లలతో సహా వివాహిత అదృశ్యమైంది. ఈ ఘటన సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. ఎస్ఐ జి.మధుసూదన్ కథనం ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన సతీశ్ బాబూరావు మీర్జాపురే, కాంచన భార్యాభర్తలు. వీరికి ఇద్దరు సంతానం. బతుకుదెరువు నిమిత్తం నగరానికి వచ్చి.. ఇసామియాబజార్‌లో ఉంటున్నారు. సతీశ్ బాబూరావు లారీ డ్రైవర్. ఇదిలా ఉండగా.. ఫిబ్రవరి 25న మధ్యాహ్నం సమయంలో కాంచన(25), కూతురు సాన్వీ(6), కుమారుడు సాయినాథ్(4)ను వెంటబెట్టుకొని.. తన స్వగ్రామమైన మహారాష్ట్రకు వెళ్తున్నట్టు చెప్పి.. ఇంటి నుంచి వెళ్లిపోయింది.

ఇంటికి వచ్చిన సతీశ్ బాబురావుకు భార్యాపిల్లలు కనిపించకపోవడంతో కంగారుపడి.. చుట్టుపక్కల వాకబు చేశాడు. కాంచన ఇద్దరు పిల్లలను తీసుకొని స్వగ్రామం వెళ్తున్నట్లు చెప్పిందని ఇరుగు పొరుగువారు చెప్పారు. దీంతో అతడు మహారాష్ట్రలో ఉన్న బంధువులను తెలుసుకోగా.. అక్కడికి రాలేదని చెప్పారు. పలుచోట్ల గాలించినా ఫలితం లేకపోవడంతో సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారమివ్వాలని ఎస్ఐ మధుసూదన్ తెలిపారు.

# వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి...

**- మండల వ్యవసాయ అధికారి వెంకన్న...**



మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 29/అక్షరం న్యూస్:- వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కేసముద్రం మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకన్న అన్నారు.గురువారం నాడు మండలంలోని కాట్రపల్లి,భవానిగడ్డ తండాలో యాసంగి సీజన్లో సాగుచేసిన పంట క్షేత్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుతము వరిలో ముగిపురుగు,ఆకు మచ్చ,జింక్ లోపం గమనించినందున వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి వెంకన్న రైతులకు సూచించారు.పైన తెలిపిన ముగి పురుగు (కాండం తొలిచూపురుగు) నివారణకు ఒక లీటర్ నీటికి రెండు గ్రాముల కాట్రాఫ్ హైడ్రోక్లోరైడ్ ఎస్పి,అను పురుగుమందు అదేవిధంగా ఆకు మచ్చ నివారణకు కార్బన్డిజం అను తెగులు మందు లీటర్ నీటికి ఒక గ్రాము లేదా జింక్ లో పనివారణకు లీటర్ నీటికి రెండు గ్రాముల ముడి జింక్ లేదా జింకు ఈడిటిఏ ఒక గ్రాము లీటర్ నీటికి కలిపి వారం రోజులు రెండుసార్లు పిచికారి చేసి మోగి పురుగు,ఆకుమచ్చ తెగులు,జింక్ లోపాన్ని నివారించవచ్చని తెలిపారు.అదేవిధంగా పొలంలో అధిక మొత్తంలో నీళ్లు లేకుండా అడపాదడపా నీటి తడులు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు...

# విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకోవాలి...

**• ఎస్.ఎస్.ఎఫ్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్**



హుస్నాబాద్ /సిద్దిపేట ఫిబ్రవరి 29(అక్షరం న్యూస్ )

హుస్నాబాద్ విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకోవాలని సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ నాయకుడు ఉప్పులేటి నరేష్ అన్నారు.సిద్దిపేట్ కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు హుస్నాబాద్ ఎస్సై తోట మహేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయం నందు వ్యక్తిత్వ వికాసం మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశానికి నరేష్ హాజరై మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇప్పటికీ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలు నమ్మడం దురదృష్టకరమని. విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలు వీడుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా మోసం చేస్తున్నారని అన్నారు. దయ్యాలు భూతాలు మంత్రాలు బూటకమని. సైన్స్ ను సైనికుడిలా విద్యార్థులు ముందుకు నడవాలని. విద్యార్థి దశలోని ఉన్నత చదువులతో మీతల్లిదండ్రుల లక్ష్యాలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ మ్యాజిక్ షో నిర్వహించిన నరేష్ ఇనుప కత్తిని కడుపులో గుచ్చుకోవడం, విద్యార్థి చేతి పై కిరోసిన్ తో కాల్చడం నోట్లో మంటలు లేపడం గాలిలో విభూది సృష్టించడం, పేపర్లు కాల్చి చాక్లెట్లు చేయడం, విద్యార్థి వాచిని మాయం చేసి రింగు తీసి ఇవ్వడం, లాంటి అనేక ప్రదర్శనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మనెమ్మ, ప్రిన్సిపల్ మమత పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని వన్టౌన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన ఇంద్రసేనారెడ్డి

**గంజాయి మత్తు పదార్థాలు అమ్మిన సరఫరా చేసిన కఠిన చర్యలు.సీఐ ఇంద్రసేనారెడ్డి**




గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 29/అక్షరం న్యూస్:

గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా ఇంద్రసేనా రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఎవరైనా గాని ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చేసిన లేదా గంజాయి లాంటి మత్తు పదార్థాలు అమ్మిన లేదా సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుంది హెచ్చరించారు.గోదావరిఖని పట్టణ పారిశ్రామిక ప్రజలు అందరూ పోలీసు వారికి సహకరిస్తూ,నేరాల నియంత్రణలో వారు కూడా భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.అదేవిధంగా నేరాల నియంత్రణలో ప్రజలందరూ కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ తమ ఏరియాలలో,కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని దొంగతనాలు గాని వేరే ఇతర నేరాలు గాని జరగకుండా చూసుకోవాలని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ సిపి ఆదేశాల మేరకు డిసిపి పెద్దపల్లి మేడం నేతృత్వంలో,ఏసిపి కు గోదావరిఖని పర్యవేక్షణలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం నేర రహిత ప్రాంతంగా చేయడం జరుగుతుందని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం...

మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 29/అక్షరం న్యూస్:-

1990-91 పూర్వ విద్యార్థుల 33వ వార్షికోత్సవ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ప్రతి ఫిబ్రవరి 29వ తారీకు లీఫ్ సంవత్సరం రోజున మిత్రులందరితో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది.ఈనేపథ్యంలో గురువారం కేసముద్రం మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగినది.మొదట సరస్వతి దేవికి పూలమాల ఘటించి జ్యోతి ప్రజ్వలన చేసి మిత్రులందరికీ మరొకసారి పరిచయ వేదిక చేసి , ఆటపాటలతో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. కేసముద్రం స్టేషన్ లోని జెడ్పీ హై స్కూల్ లో 10 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ప్రతి ఫిబ్రవరి 29 న సమ్మేళనం చేసుకొనటం..దాని కొరకు ఎదురు చూస్తూ..దేశ విదేశాలలో స్థిరపడిన స్నేహితులు ఇక్కడకు వచ్చి చిన్ననాటి స్నేహితులతో అనుభూతులను పంచుకొనటం..అంతా ఎంతో అద్భుత ఘట్టంగా ఆ బ్యాచ్ స్నేహితులకు ఆనవాయితీగా మారిన ఈ ప్రక్రియ ఎంతో మందికి



ఆదర్శంగా నిలిచింది.ఫిబ్రవరి 29 వస్తుందంటే చాలు ఆ బ్యాచ్ మొత్తానికి అదొక పండుగ.తమ స్నేహితుల లో ఏ ఒక్కరికైన. ఏదైనా ఆపద వచ్చిందంటే ఒకేసారి మిత్రులంతా స్పందించి అతనికి చేయూతనిస్తున్నరు. ఆనందానికైన ఆపదకైన అందరూ ఒక్కటిగా మారి స్పందిస్తున్న తీరు అమోఘం.తమ స్నేహితులలో నిరుపేద ఇంట్లో ఆడపిల్ల పెళ్లికి కానీ,పేద స్నేహితుడి అనారోగ్య విషయం లో కానీ,మరి ఏ ఆపదకు కానీ వాట్స్ అప్ గ్రూప్ లో ఒక మెసేజ్ చేస్తే చాలు,ప్రతి మిత్రుడు స్పందించి ఆదుకుంటున్నారు.ఈ కార్యక్రమం లో నిర్వాహకులు నల్ల కిరణ్,బాలరాజ్,రమేష్, నవాజ్,పాశికంటి శ్రీనివాస్,గాంతీ వెంకటరెడ్డి,సంకేపల్లి శ్రీనివాస్ రెడ్డి,కిషోర్, చిల్లంచర్ల శ్యామ్, సాంబమూర్తి, కన్నయ్య, శ్రీనివాస్ రెడ్డి,సోమిరెడ్డి , మిరియాల యాకయ్య, మాడల ఐలయ్య,తోకల నాగిరెడ్డి,పసిక నాగిరెడ్డి, అక్బరు,పిల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు....

# కులవిక్షత చూపిస్తే చట్టపరమైన చర్యలుతీసుకుంటాం

**రామగుండం తహశీల్దార్ కుమారస్వామి**

గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి ఫిబ్రవరి 29 అక్షరం న్యూస్:

కులవిక్షత చూపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రామగుండం తహశీల్దార్ కుమార స్వామి,రామగుండం మునిస్పల్ కమిషనర్ శ్రీకాంత్ అన్నారు.సివిల్ రైట్స్ డేను ఎన్టీపీసీ మేడిపల్లి గ్రామం రైతు వేదికలో గురువారం నిర్వహించారు.ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారి కోసమే ఖర్చు చేస్తున్నామని అన్నారు.ప్రతి నెలా 30న జిల్లా కేంద్రాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహిస్తున్నామని అన్నారు.సివిల్ రైట్స్ డేని మండల, గ్రామ స్థాయిలో నిర్వహిస్తే ప్రజల సమస్యలపై యంత్రాంగానికి స్పష్టత వస్తుందని అన్నారు.పథకాల అమలులో సత్వర నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కులాంతర వివాహాలు చేసుకొంటే ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు.ఉన్నత చదువులు విదేశాల్లో చదువుకునేందుకు ప్రభుత్వం సహాయం చేస్తుందని పేర్కొన్నారు.అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రతి నెల చివరి రోజున తప్పనిసరిగా సివిల్ రైట్స్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని,అలాగే దళితుల నుంచి వచ్చిన



సమస్యలను నమోదు చేసుకొని,ఎన్ని పరిష్కరించారో ఎన్ని పెండిరగ్‌లో ఉన్నాయో తెలపాలని,మూడు వారాలు పర్యటించిన,నాల్గవ వారం సమస్యలు ఎక్కడ ఎక్కువ ఉన్నాయో తహశీల్దార్ పర్యటించి, పరిష్కరించాలని కోరారు.ప్రతి శుక్రవారం వారి సంబంధిత ఏరియాలో పర్యటించి దళితుల పట్ల వివక్ష చూపిన వారి పట్ల ఎన్ని కేసులు నమోదు చేశారు.ఎన్ని కేసులు పరిష్కారం అయ్యాయో ఎన్ని కేసులు పెండిరగ్‌లో ఉన్నాయో తెలిపాలని కోరారు. ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ పాల్గనగా,వచ్చే సివిల్ రైట్స్ డే రోజు ఎస్ఐ తప్పకుండా పాల్గనాలని విజ్ఞప్తి చేశారు.ఒకవేళ రెండు, మూడు సమావేశాల వరకు కూడా సంబంధిత అధికారులు రాకపోతే కలెక్టర్, తహశీల్దార్ ద్వారా మెమోలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. దళితుల కాలనీల్లో నెలకొన్న మౌళిక వసతులు కల్పించాలని, దళితులకు రావాల్సిన ఫలాలను తప్పనిసరిగా దళితులకు అందించాలని కోరారు. కార్యక్రమంలో గిర్దవార్ వినోద్, మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రకాష్, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సాయి కుమార్, కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం నాయకులు మైస రాజేష్ తదితరులున్నారు.

# ధరణి సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్

**అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు**

మెదక్ బ్యూరో, నర్సాపూర్, ఫిబ్రవరి 29(అక్షరం న్యూస్):

స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో గురువారం ధరణి,భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు మాట్లాడుతూ... ధరణి,భూ సమస్యల కోసం మార్చి 1 నుండి 9 వరకు స్పెషల్ డ్రైవ్‌జిల్లాలో పెండింగ్ లో ఉన్న భూ సంబంధిత 5,833 దరఖాస్తులకు మోక్షం లభించనుంది.21 మండలాల్లో మూడు బృందాల ద్వారా క్షేత్రస్థాయిలో భూ సమస్యల సమస్యల పరిష్కారానికి కృషి. భూ సమస్యలకు పరిష్కారానికి ప్రభుత్వ ఇచ్చిన ఆదేశాలను వివరిస్తూ జిల్లాలో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ధరణి సమస్యలపై స్పెషల్ డ్రైవ్ ద్వారా చర్యలు తీసుకుంటున్నా మని జిల్లాలో ఉన్న 5,833 దరఖాస్తులను మండల కార్యాలయాలకు పంపించడం జరుగుతుందని, రెవెన్యూ శాఖ ద్వారా మండల గ్రామస్థాయిలో పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తెలిపారు. మార్చి 01 నుండి 9 వరకు సెలవు రోజుల మినహా మిగతా రోజుల్లో భూ సమస్యల పరిష్కారానికి పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని, అధికారులకు సహకరించి వారి సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు.గతంలో ఉన్న ధరణి అధికారాలు ప్రతి దరఖాస్తు కలెక్టర్ ద్వారా పరిష్కరించే విధంగా ఉండేవని, ఆర్డిఓ, ఎంఆర్ఓ స్థాయిలో ఉండేవి కావని ధరణిలో ప్రభుత్వం కొత్త నిబంధనలు సవరించడం జరిగిందని చెప్పారు.దీని ప్రకారం కొన్ని అధికారాలు రెవిన్యూ డివిజనల్ అధికారి వారికి, కొన్ని అధికారాలు తహశీల్దార్ పరిధిలో పరిష్కారం అయ్యే విధంగా కొత్త నిబంధనలు వచ్చాయని చెప్పారు. తహశీల్దార్ స్థాయిలో ఉన్న అధికారాలను వివరిస్తూ పట్టాదారు చనిపోతే వారసులకు బదలాయించే అధికారాలు, పట్టాదారు పేరు సరి చేయడం ఆధార్ నెంబర్, స్త్రీ, పురుషులు పేరు తప్పులు మార్పు చేయడం



అసైన్డ్ డేటా, డిజిటల్ సిగ్నేచర్, పాస్ బుక్ లో ఫోటో సరి చేయడం , తండ్రి పేరు భర్త పేరు తప్పులు దిద్దుట అన్ని అధికారాలు ఇప్పటినుంచి తహశీల్దార్ స్థాయిలో ఉన్నాయని చెప్పారు. నాలుగు రకాల అధికారులను జిల్లా స్థాయి నుండి తహశీల్దార్ కు బదలాయించినట్లు వివరించారు. కొత్తగా వచ్చిన సర్కులర్ ప్రకారం పాస్ బుక్ లేకుండా నాన్ అగ్రికల్చర్ కన్వర్షన్ క్రింద మార్చుటకు దరఖాస్తులు ఇంతకుముందు జిల్లా కలెక్టర్ స్థాయిలో ఉండేవని ఇప్పుడు ఆర్డీవో స్థాయికి మార్పులు చేశారని చెప్పారు. ప్రజావాణి రిలేటెడ్ ల్యాండ్ సమస్యలపై ఆర్డిఓ కి అధికారాలు ఉన్నాయని అలాగే ఎవరైనా ప్రవాస భారతీయులు పాస్ బుక్ కావాలంటే గతంలో వారి పాస్పోర్ట్ ఆధారంగా మీ సేవలో దరఖాస్తు చేసుకుంటే కొత్తగా పాస్ బుక్ వచ్చేదని, అదేవిధంగా ఏదైనా కంపెనీ గాని ఇన్స్టిట్యూషన్ గాని పాస్ బుక్ రావాలంటే ఆ అధికారం కూడా కలదనిచెప్పారు .

కోర్టు కేసులు సంబంధించి విషయాలపై భూమి ఇరువురి మధ్య తగాదాలు కోర్ట్ ఆర్డర్ ప్రకారం బ్లాక్ లిస్టులో పెట్టే అధికారాలు ఆర్డిఓకే కలవని చెప్పారు.

టీఎం 33 అప్లికేషన్స్- 5 లక్షల విలువ ఉన్న భూముల వరకు ఆర్డీవో స్థాయిలో అధికారాలు ఉంటాయని ఐదు లక్షల నుంచి 50 లక్షల వరకు కలెక్టర్ పరిశీలన చేయవలసి ఉంటుందని అన్నారు.

50 లక్షల నుండి ఆ పైన ఉన్న భూ సమస్యలకు సిసిఎల్ఐ దృష్టికి వెళుతుందని చెప్పారు. జిల్లాలో ఉన్న దరఖాస్తులన్నీ రెవిన్యూ స్థాయిలో మూడు బృందాలుగా ఏర్పడి..కేటగిరి వారీగా విభజించి ఎంక్వైరీ, రికార్డుల పరిశీలన చేసి వాళ్ల స్థాయిలో పరిష్కరించే విధంగా ఉంటే వెంటనే పరిష్కరిస్తారని వారి స్థాయిలో లేని వాటిని కలెక్టర్ ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తారని చెప్పారు. ఈ ధరణి సమస్యల పరిష్కారానికి మూడు బృందాలలో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ స్థాయిలో ఈ బృందాలు 03 బృందాలు పనిచేస్తారని అన్నారు.

సర్వేయర్, గిర్దావర్ పేరా, లీగల్ అసిస్టెంట్, పంచాయతీ సెక్రెటరీ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్, వీళ్ళందరూ ఈ బృందాలతో ఉంటారని చెప్పారు. జిల్లాలో ఉన్న ప్రజలందరూ వారి భూ సమస్యల పరిష్కారానికి సువర్ణ అవకాశంగా భావించి అధికారులకు సహకరించి వారి భూ సమస్యలను సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు.ఈ సమావేశం లో ఇ డి ఎం సందీప్,జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్టులో ఉత్సాహంగా పాల్గొన్న పదవ తరగతి విద్యార్థులు




హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 29 (అక్షరం న్యూస్):
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఇంటర్నేషనల్ ఓమౌజయా యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్, ఎస్ ఆర్ టి జూనియర్ కళాశాల సంయుక్తంగా పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ పరీక్షలో భీమదేవరపల్లి, హుజురాబాద్, ఎల్కతుర్తి మండలాల నుండి 15 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. స్థానిక ఎస్ ఆర్ టి కళశాలలో నిర్వహించిన టెస్టుకు 170 మంది విద్యార్థులు ఉత్సహంగా పాల్గొన్నారు. ఇందులో ములుకనూరు బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని కూన రచన మొదటి బహుమతి, వంగర పి వి రంగారావు గురుకుల పాఠశాల విద్యార్థిని జి. తరుణిక రెండవ బహుమతి గెలుపొందారు. మొదటి, రెండవ బహుమతులు గెలుపొందిన విద్యార్థులకు రూ.3000, రూ.2000 తో పాటు షీల్డ్, మెడల్స్ అందించారు. వీరితోపాటు ఐదుగురు విద్యార్థులకు ప్రోత్సహక బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఐ ఏ యు వై ఎస్ ఏ సంస్థ అధ్యక్షులు తిరుమల రుషి, వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం, ప్రోగ్రాం ఆర్గనైజర్ హుస్సేన్ భాష, కళాశాల ప్రిన్సిపల్ ఎదులాపురం మొగిలి, టీం సభ్యులు సుష్మా, వంశీ, బుద్ధ గౌడ్, ఈశ్వర్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్లలకు ఇళ్ళ స్థలాల కేటాయింపునకు ప్రభుత్వం సిద్ధం

- గంజాయి సప్లై కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలి.
- రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ఠాకూర్



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 29/అక్షరం న్యూస్:
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకు సీఎం రేవంత్? రెడ్డి సానుకూలంగా ఉన్నారని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్? రాజ్?ఠాకూర్? అన్నారు. గోదావరిఖని ప్రెస్? క్లబ్? ఆధ్వర్యంలో రూపొందించిన డైరీని గురువారం క్లబ్? ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్ట్?లకు ఇంటి స్థలాలను కేటాయించే అంశంపై సీఎం రేవంత్? రెడ్డి ఇటీవలే చర్చించారన్నారు. త్వరలోనే రామగుండం నియోజకవర్గంలోని జర్నలిస్ట్?లకు ఇళ్ళ స్థలాల కేటాయింపునకు తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రెస్? క్లబ్? అభివృద్ధికి కూడా తగిన విధంగా సహకారం అందిస్తానని తెలిపారు. రామగుండం నియోకవర్గాన్ని అన్ని మౌళిక సదుపాయాలతో సుందరంగా తీర్చిదిద్ద డానికే కృషి చేస్తున్నానని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎంను ఒప్పించి రూ.130కోట్ల నిధులు మంజూరు చేయించానన్నారు. గతంలో మంజూరు అయి వినియోగంలో లేకుండా ఉన్న రూ.29కోట్ల నిధులు మళ్ళీపోకుండా అభివృద్ధి కోసం ఖర్చు చేసేలా తిరిగి తేనున్నామన్నారు. నియోజవర్గం లో చాపకింద నీరులా వ్యాపిస్తున్న గంజాయిని సప్లై చేస్తున్న వారు, వినియోగిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి మదత రమేష్, రామగుండం మున్సిపల్ కమీషనర్ సిహెచ్ శ్రీకాంత్, వన్ టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డి, క్లబ్ తొలి అధ్యక్షులు అల్లెంకి లచ్చయ్య, క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిల్ల శ్యామ్ సుందర్, కోశాధికారి గద్దం శ్యామ్?కుమార్?తో పాటు అధిక సంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు. కాగా ఈ సందర్భాన్ని పురస్కరించుకుని క్లబ్ వ్యవస్థాపకులు అల్లెంకి లచ్చయ్య, వేల్పుల నారాయణ, జక్కం మారుతి, శ్రీదాస్యం లక్ష్మయ్య, పారుపెల్లి రాజలింగం, పిట్టల మొండయ్యతో పాటు ఎమ్మెల్యే, ఇతర అతిథులను ఆత్మీయంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

## నూతన ఎంపీడీవోకు వినతిపత్రం అందించిన పంచాయతీ సిబ్బంది..



ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 29 (అక్షరంన్యూస్)
తల్లాడ మండల ఎంపీడీవో చంద్రమౌళికి మండల ంలోని పంచాయతీ కార్మికులు గుమ్మస్తాలు గురువారం వినతిపత్రం అందించారు. తల్లాడ మండల గ్రామ పంచాయతీ వర్కర్లందరు ఎంపీడీవోకి, మల్టీపర్పస్ వర్కర్ల జీతాలు పెండింగ్, ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయట గురించి, ట్రాక్టర్ తోలే వారికి డ్రైవింగ్ లైసెన్స్ గురించి వినతిపత్రం అందించారు దీనికి స్పందించిన ఎంపీడీవో ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయనను వారు శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల యూనియన్ అధ్యక్షుడు, కంచర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు శివ, ప్రధాన కార్యదర్శి భూక్య రాజా, సలహాదారులు , బొగ్గుల కృష్ణారెడ్డి, ఇమ్మడి రామకృష్ణ, లాలు, ప్రభాకరు, మురళి, సైదులు, కృష్ణ, నాగరాజు, అక్బర్, నరసింహారావు, సత్యం, రామకృష్ణారెడ్డి, వీరయ్య, చిట్టి, నరేష్ మురళి పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చిన రామగుండం ఎమ్మెల్యే



జ్యోతి నగర్ ఫిబ్రవరి 29 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్
రామగుండం నియోజకవర్గ లోని ఎన్టిపిసి మేడిపల్లి, కృష్ణానగర్ లో ఈదునూరి సంపూర్ణ , సుద్దాల రమేష్, రామారావు,లక్ష్మి లు ఇటీవల మృతి చెందగ వారి కుటింబ సభ్యులను గురువారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ పరామర్శించారు. నేనున్నా అంటూ భరోసా కల్పిస్తూ మనోధైర్యాన్ని ఇచ్చారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 05 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్ పట్టుకున్న టాస్క్ ఫోర్సు పోలీసులు



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 29/అక్షరం న్యూస్:
రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు .ఐపీఎస్., (ఐజీ) ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ పోలీస్ స్టేషన్ పరిధి చుట్టప్రక్కల ప్రాంతాల నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి మార్కండేయ కాలనీ లో ఒక ఇంట్లో నిల్వ ఉంచారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్సు సిబ్బంది తో కలిసి గురువారం తనిఖీలు నిర్వహించగా అట్టి పిడియస్ రైస్ కోట లక్ష్మణ్ తండ్రి గంగయ్య,50 సంవత్సరాలు, ఎరుకల,అడ్డగుంటపల్లి,గోదావరిఖని కి చెందినవి గా గుర్తించి సుమారు 05 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ స్వాధీన పరుచుకోవడం జరిగింది.తదుపరి విచారణ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వారికీ అప్పగించినట్లు తెలిపారు.

## ఎన్ టి పి సి తెలంగాణ 800 మెగావాట్ల రెండవ యూనిట్ లో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభం



జ్యోతి నగర్ ఫిబ్రవరి 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్. తెలంగాణ రాష్ట్రం కోసం రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఎన్టిపిసి 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అందించాల్సి ఉంటుంది. అయితే 2016లో 800 మెగావాట్ల రెండు సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో గత నాలుగు నెలల క్రితం 800 మెగావట్ల మొదటి యూనిట్ వాణిజ్య ఉత్పత్తి చేయగా ప్రస్తుతం 800 మెగావాట్ల యూనిట్ శుక్రవారం నుంచి వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించింది. దీంతో ఎన్టిపిసి స్థాపిత సామర్థ్యం 74 వేల758 మెగావాట్లకు చేరుకుంది. జాయింట్ వెంచర్లతో కాకుండా ఎన్టిపిసి స్థాపిత సామర్థ్యం 58, 638 మెగావాట్లు ఉంది. ఎన్నో బాలారిష్టాలను ఎదుర్కొని ఈ రెండు యూనిట్లు ఎట్టకేలకు విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించి ఎన్ టి పి సి కి విద్యుత్ సామర్థ్యాన్ని జోడించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రానికి అత్యంత చౌకగా విద్యుత్తును అందిస్తుంది ఇదే స్థలంలో మరో మూడు ఎనిమిది వందల మెగావాట్ల యూనిట్ల నిర్మాణం కూడా ప్రారంభం కానున్నది ఇందుకోసం ఎన్టిపిసి అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసింది రాష్ట్ర ప్రభుత్వా అనుమతి పిపిఏ అయినా అనంతరం శరవేగంగా నిర్మాణ పనులు చేపట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎన్టీపీసీలో 2600 మెగావాట్ల విద్యుత్పత్తి జరుగుతుండగా తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా కొత్తగా 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరగడం విరసి 4200 మెగావాట్ల విద్యుత్పత్తి సామర్థ్యానికి చేరుకోవడం ఒక చరిత్రగా నిలుస్తోంది.

## స్పెషల్ డే లో పుట్టినరోజు వేడుకలు...

**-ఎనిమిదోవ సంవత్సరంలో రెండో బర్డే చేసుకున్న తనుష్ .....**




భద్రాద్రికొత్తగూడెం, పినపాక, ఫిబ్రవరి29(అక్షరంన్యూస్):
ఫిబ్రవరి 29 అంటేనే స్పెషల్ అందులో పుట్టినరోజు అంటే ఎంత స్పెషల్ గా ఉంటుందో ఊహించవచ్చు. గోపాలరావు పేట గ్రామానికి చెందిన కొంపెల్లి సునీల్ కుమారుడు కొంపెల్లి తనుష్ రాధికా కాన్సెప్ట్ స్కూల్లో తన ఎనిమిదవ ఏట రెండో పుట్టినరోజును స్నేహితులతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ టీచర్ నర్సీరత్నం మాట్లాడుతూ లీప్ సంవత్సరం ఫిబ్రవరి 29 కామన్ గా స్పెషల్ డే ఇదే రోజు తనుష్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం స్పెషల్ గా ఉందన్నారు.

## ఎన్టిపిసి రామగుండం 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ పవర్ స్టేషన్ కు అవార్డు




జ్యోతి నగర్ ఫిబ్రవరి 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఎన్టిపిసి రామగుండం రిజర్వాయర్లో నిర్మించిన 100 మెగావాట్లఫ్లోటింగ్ సోలార్ పవర్ స్టేషన్ కు సస్టైనబుల్ రెసిడెన్ట్ ఎనర్జీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అవార్డు లభించింది. చండీగఢ్లో గురువారం జరిగిన 6వ జాతీయ ఇంధన సదస్సులో సస్టెయినబుల్ %డ% రెసిలెంట్ ఎనర్జీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అవార్డును రామగుండం జనరల్ మేనేజర్ ఎనర్జీ వేముల అనిల్ కుమార్ అందుకున్నారు. , మినిస్ట్రీ ఆఫ్ పవర్ రంజిత్ సింగ్ జైల్స్, హర్యానా మరియు కరోలిన్ రోవెట్, బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్, చండీగఢ్. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అవార్డు రావడం పట్ల రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పండుగను అభినందించారు.

## మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్కి పితృవియోగం..పరామర్శించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

- స్వర్గీయ కోరుకంటి మల్లయ్య ఆత్మకు శాంతి చేకూరాలి.
- ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్.





గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 29/అక్షరం న్యూస్:-
మాజీ రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ కి పితృవియోగం అయిన విషయం తెలుసుకొని పలు కార్యక్రమాలను ముగించుకొని వచ్చిన అనంతరం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ గురువారం కోరుకంటి చందర్ సగృహానికి వెళ్లి స్వర్గీయ కోరుకంటి మల్లయ్య చిత్రపటానికిపూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం కోరు కంటి మల్లయ్య మన మధ్యన లేని లోటు తీరని లోటని వారు ఎంతోమందికి ఆదర్శవంతమైన మార్గదర్శిగా చిరస్థాయిగా సజీవంగా మనతో పాటే ఉండిపోతారని మా సోదర సమానులు మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ కి ఆ దేవుడు గుండె ధైర్యాన్ని ప్రసాదించాలని అలాగే కోరుకంటి మల్లయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా చందర్ తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మక్కాన్సింగ్ తో పాటు కార్పోరేటర్లు ఆయ విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారలకు దరఖాస్తుల ఆహ్వానం...

- జాతీయ డా. బి. ఆర్. అంబెడ్కర్, మహాత్మ జ్యోతిరావుపూలే ఉత్తమ సేవ పురస్కారలకు దరఖాస్తు ...
- ఏప్రిల్ మాసం లో ప్రముఖుల చేతుల మీదుగా హైదరాబాద్ లో ప్రధానోత్సవం
- ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ...

**జ్యోతి నగర్ ఫిబ్రవరి 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సౌజన్యంతో, ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సోసైటీ సంయుక్త నిర్వహణలో జాతీయస్థాయి ఉగాది పురస్కారాలకు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే - సావిత్రిబాయి పూలే ఉత్తమ సేవా పురస్కారాలకు అలాగే జీవిత సాఫల్య పురస్కారాల దరఖాస్తుల ఆహ్వానం ప్రారంభమయినాయి. ఈ పురస్కారాలకు వివిధ రంగాలలోని విశిష్ట ప్రతిభ, నైపుణ్య, కళ, సేవ, వినూత్న కార్యక్రమాలు చేస్తున్న సేవకులను గుర్తించి ఈ అపూర్వ విలువైన జాతీయస్థాయి పురస్కారాలను ప్రముఖుల చేతుల మీదుగా ప్రధానోత్సవం చేయనున్నట్లు ఇరు సంస్థల ప్రతినిధులు తెలిపారు. దరఖాస్తుల కు చివరి తేది :మార్చి -20 బుధవారం -2024వరకు. పురస్కారాలకు ఎంపికైన వారికీ మార్చి -21నుండి సెలక్షన్ లెటర్లు పంపించబడును. ఏప్రిల్ రెండవ వారం లో హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ హాల్ లో కార్యక్రమం నిర్వహించబడునని మదర్ ఇండియా వరల్డ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ దాసరి స్వప్న మహేష్, మధ్యప్రదేశ్ చీఫ్ బ్రాజ్ కిషోర్, తెలంగాణ చీఫ్ కె. సుధారాణి -ఆర్. ప్రసన్న, ఆంధ్రప్రదేశ్ చీఫ్ పి. సురేష్ బాబు లు తెలిపారు.

## గురుకుల ఫలితాలలో జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించిన ఇంజమూరి నాగరాజు



సూర్యాపేట/నేరేడుచర్ల/ఫిబ్రవరి 29 (అక్షరంన్యూస్):- నేరేడుచర్ల మున్సిపాలిటీ లోని శివాజీనగర్ చెందిన ఇంజామూరి నాగరాజు గురువార%శీ% రోజు విడుదల అయిన గురుకుల ఫలితాల్లో జూనియర్ లెక్చరర్ ఉద్యోగ%శీ% సాధించాడు. ఈ ఫలితాల్లో వచ్చిన ఉద్యోగ%శీ% ఎంతో పట్టుదలతో కృషితో చదివి ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేస్తూ ఎన్నో కష్ట నష్టానాలు జయిస్తూ ఈ ఉద్యోగం సాదించానని తెలిపారు . జూనియర్ లెక్చరర్ గా అర్హత సాధించి జూనియర్ లెక్చరర్ గా ఎంపికై ఉద్యోగం సాధించినందుకు తోటి స్నేహితులు బంధువులు గ్రామ ప్రజలు నాగరాజుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## సూర్యకాంతి మధ్య....పచ్చని పంటపొలాల్లో...



ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 29 (అక్షరంన్యూస్)

కల్లూరు : ఎప్పుడూ ప్రజా క్షేత్రంలో బిజీబిజీగా ఉండే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కల్లూరు మండలంలోని నారాయణపురం వ్యవసాయక్షేత్రంలో గురువారం ఉదయం కాసేపు సేదతీరారు. తన వ్యవసాయక్షేత్ర ప్రాంతంలో కలియతిరుగుతూ వరి, మిరప, మామిడి పంటలను పరిశీలించారు. సూర్యకాంతుల మధ్య పచ్చని పంటపొలాల్లో తిరుగుతూ ఉత్సాహంగా గడిపారు.

## బీఆర్ఎస్ కు వరుస షాక్ లు..

- తాజాగా 59వ డివిజన్ కార్పొరేటర్ కాంగ్రెస్ లోకి...
- మంత్రి పొంగులేటి సమక్షంలో చేరిన లలితా రాణి



ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 29 (అక్షరంన్యూస్)

ఖమ్మం : ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్ లు తగులుతూ వస్తున్నాయి. తాజాగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 59వ డివిజన్ కార్పొరేటర్ బట్టపోతుల లలితా రాణి మంత్రి పొంగులేటి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. దానవాయిగూడెం పర్యటన సందర్భంగా బుధవారం రాత్రి జరిగిన ఓ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు మరో వంద కుటుంబాలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరాయి. వీరికి మంత్రి పొంగులేటి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్: జితేష్ వి పాటిల్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి /ఫిబ్రవరి 29/అక్షరంన్యూస్: ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. గురువారం ఎ ల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని ఆయన తని ఖీ చేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వి వరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాటుచేసిన మౌలిక వసతుల పై సంతృప్తిని వ్యక్తం చేశారు. మాల్ ప్రాక్టీస్ జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికా రులనుఆదేశించారు. ఈకార్యక్రమంలో కళా శాల ప్రిన్సిపల్ హేమచంద్ర, తహసిల్దార్ మ హిందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకే తలమానికం లక్ష్మీ స్పోర్ట్స్ జట్టు

- ఘనంగా ముగిసిన ఆర్జేయం రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు
- మరిన్ని విజయాలతో దూసుకుపోవాలి
- స్వేరోస్ జిల్లా అధ్యక్షులు తాళ్లూరి హరిబాబు




భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఫిబ్రవరి 29/ అక్షరం న్యూస్‌బీ గత 15 రోజులుగా రామవరం సాధన క్రికెట్ స్టేడియంలో రాజేందర్ సేవా సంస్థ అధ్యక్షులు యెర్రా కామేష్ అధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి ప్రవీణ్ మెమోరియల్,ఆర్జేయం కప్ సీజన్ 2 క్రికెట్ పోటీలు గురువారంతో ముగిశాయి. ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ పోటీల్లో రెల్లీ రాయల్స్ జట్టు - లక్ష్మీ స్పోర్ట్స్ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన లక్ష్మీ స్పోర్ట్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 12 ఓవర్లలో ఏడు వికెట్లను కోల్పోయి 79 పరుగులను చేసింది. అనంతరం 80 పరుగుల లక్ష్యాన్ని చేదించే క్రమంలో రెల్లీ రాయల్స్ జట్టు ఆదిలోనే తడబడి వెంట వెంటనే వికెట్లను కోల్పోయింది. రెల్లీ రాయల్స్ జట్టు కేవలం 10 ఓవర్లలో 52 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయి ఓటమిపాలైంది. విజేతలైన లక్ష్మీ స్పోర్ట్స్ జట్టు కెప్టెన్ చందు,జట్టు సభ్యులకు స్వేరోస్ జిల్లా అధ్యక్షులు తాళ్లూరి హరిబాబు కప్ ని అందజేశారు. ఈ సందర్భంగా స్వేరోస్ జిల్లా అధ్యక్షులు హరిబాబు మాట్లాడుతూ జిల్లా నలుమూలల జరుగుతున్న క్రికెట్ పోటీల్లో లక్ష్మీ స్పోర్ట్స్ జట్టు పాల్గొంటూ విజయాలను తన ఖాతాలో వేసుకుంటుందని అన్నారు. విజయం అసాధ్యం అనుకున్న అనేక సందర్భాలలో లక్ష్మీ స్పోర్ట్స్ జట్టులోని బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ వేస్తూ వికెట్లను పడగొడుతూ జట్టుకు విజయాన్ని అందిస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో లక్ష్మీ స్పోర్ట్స్ జట్టు జిల్లాకే తలమానికంగా నిలుస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని స్పష్టం చేశారు. గత 15 రోజులుగా నిర్విరామంగా పోటీలు జరుగుతుండగా ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా తోడ్పాటు అందించిన అన్ని జట్లకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఏంపర్లుగా వికాస్, వినయ్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య క్రికెట్ పోటీల నిర్వాహకులు సాయి, శరత్, నున్న శివ, లింగేష్, లక్కీ, పండు, యెర్రా శ్రీనివాస్, సాధన నరేష్, భరత్ అగర్వాల్, టింకు తదితరులు పాల్గొన్నారు.

## భూ తగాధాల్లో తలదూర్చిన రిపోర్టర్ రమణరెడ్డి పై పి.డి యాక్ట్ అమలు



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఫిబ్రవరి 29 (అక్షరం న్యూస్): భూతగాధాల్లో,ఇతర విషయాల్లో ప్రజలను బేధరింపులకు పాల్పడిన రిపోర్టర్ పాతూరి రమణారెడ్డి కి పిడి యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు అందజేశారు. సిరిసిల్ల పట్టణం చంద్రంపేట కు చెందిన పాతురి రమణారెడ్డి అనే వ్యక్తి రిపోర్టర్ గా పని చేస్తు భూ సమస్యల్లో, ఇతర సమస్యల్లో తలదురుస్తూ అధిక మొత్తంలో డబ్బులు వసూలుకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతలకు గురి చేస్తున్నాడని రమణారెడ్డి పై గతంలో సిరిసిల్ల, తంగాలపల్లి, కొనరావుపేట్, వేములవాడ పోలీస్ స్టేషన్ల లో 10 కేసులు నమోదు కాగా రమణారెడ్డి కార్యకలపలను మార్చుకొనప్పటికీ రమణారెడ్డి మీద రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పి.డి యాక్ట్ అమలు చేయడానికి ఉత్తర్వులు జారీ చేయగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ పోలీసులు పాతురి రమణారెడ్డి కి పిడి యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు అందజేశారు. గురువారం రోజున వేములవాడ టౌన్ పోలీసులు నిందుతున్నీ చర్లపల్లి జైలుకు తరలించారు.

## రాయితీతో ఆస్తి పన్నులను చెల్లించాలి : రాజేంద్రనగర్ సర్కిల్ డీసీ రవికుమార్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 28/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆస్తి పన్ను చెల్లించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్ రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తి పన్ను తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జీవో నెంబర్ 101 మేరకు ఆస్తి పన్ను పేరుకుపోయిన బకాయి 2022-23 సంవత్సరానికి అపరాధ రుసుము 90 శాతం మాఫీతో కేవలం 10 శాతం అపరాధ రుసుము మాత్రమే చెల్లించేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఆస్తిపన్ను చెల్లింపుదారులకు పన్ను చెల్లించుటకు వారిని ప్రోత్సహించడానికి వన్ టైమ్ స్కీమ్ క్రింద బకాయి ఉన్న వారికి 90 శాతం అపరాధ రుసుము మాఫీ చేయడం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ



కొడకండ్ల, ఫిబ్రవరి29(అక్షరం న్యూస్):

జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన గాడిపల్లి సతీష్ అనే వ్యక్తి కొన్ని నెలల క్రితం ప్రైవేటు ఉద్యోగం హన్మకొండలో ముగించుకొని కొడకండ్ల కు తిరిగి వస్తున్న సమయంలో యాక్సిడెంట్ అయి తీవ్రంగా గాయపడి హాస్పిటల్ లో జాయిన్ అయ్యి కొన్ని రోజుల క్రితమే హాస్పిటల్ నుండి డిచ్చార్జి అయి ఇంటికి రావడంతో డాక్టర్స్ కొన్ని నెలల వరకు బెడ్ రెస్ట్ తీసుకోవాలి అని అనడంతో పని కెళ్ళలేని పరిస్థితిలో ఉండి, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొన్న బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ కార్యదర్శి పసునూరి సురేష్ ఇట్టి విషయాన్ని అధ్యక్షులు ప్రసన్న కుమార్ దృష్టికి తీసుకొని రాగ గ్రూప్ లో చర్చించుకొని కొంత ఆర్థికసాయం గురువారం రోజున కార్యవర్గ మిత్రులు మరియు బెస్ట్ ఫ్రెండ్స్ సోసిటీ సభ్యులు అందరు కలిసి ఇంటికి వెళ్లి పరామర్శించి కొంత ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ అధ్యక్షులు ప్రసన్నకుమార్,కార్యదర్శి పసునూరి సురేష్,ఉపాధ్యక్షులు షేక్ అక్బర్,నర్మేట మమతా రాణి, కార్యదర్శి చెరుకు సంధ్యారాణి, కార్యవర్గ సభ్యులు మేడుదుల అశోక్ మరియు సభ్యులు వెంకట రత్నం,పల్లె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన సేవ సొసైటీ ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకున్న వారికి సర్టిఫికెట్ల పంపిణీ



జ్యోతి నగర్ ఫిబ్రవరి 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని చంద్రబాబు కాలనీలో నాబార్డ్ సహకారంతో స్పందన సేవా సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకి రోలింగ్ పాలసీ డ్రైవర్ పై 15 రోజులు ఉచిత ట్రైనింగ్ తీసుకున్న వారికి గురువారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ ట్రైనింగ్ సమయంలో వారికి ఉచిత భోజనం మధ్యాహ్నం పూట మరియు ట్రైనింగ్ అనంతరం స్టయిఫండ్ 750 రూపాయలు మరియు సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరిగింది. ముగింపు కార్యక్రమంలో నాబార్డ్ ఏజీఎం జయప్రకాష్ చేతల మీదుగా మహిళలకు సర్టిఫికెట్ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ గోపికృష్ణ మాట్లాడుతూ మహిళలకు ఎలాంటి సహాయం కావాలన్నా వారు ఆ బ్యాంకుకు వచ్చే అప్రోచ్ అవ్వచ్చని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో 30 మంది మహిళలతో పాటు స్పందన ఎన్జీవో సీఈఓ శ్రీమతి శోభారాణి కోఆర్డినేటర్ గౌతమి ట్రైలర్స్ రాజా బేగం భవాని గారు మరియు 30 మంది మహిళలు పాల్గొనడం జరిగింది మహిళలు ఈ ట్రైనింగ్ ని సద్వినియోగం చేసుకోవడం పట్ల ఆసక్తిగా ఉన్న మహిళలందరినీ కూడా నాబా డీజీఎం అభినందించారు అంతేకాకుండా తొందరగా యూనిట్లు ప్రారంభించుకోవాలని వారిని కోరడం జరిగింది

## సిరిసిల్ల పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఫిబ్రవరి 29 (అక్షరం న్యూస్):

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెగా డీఎస్సీ 11062 ఉద్యోగాలను ప్రకటించిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సాయి ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి సిరిసిల్ల పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ సిరిసిల్ల నియోజకవర్గం అధ్యక్షుడు అల్లం సాయి పటేల్, కోనరావుపేట మండల ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు రాజూరి వెంకటేష్, సిరిసిల్ల టౌన్ జనరల్ సెక్రెటరీ గజంబీకర్ రాంప్రసాద్, శ్రీధరచిప్ప సాగర్, వెంకటేష్, నవీన్, ఆకాష్, సాయి తేజ, వివేక్, ధనుష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ముమ్మరంగా ప్రాక్టీస్

జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 29: నల్గొండ జిల్లాలో మార్చి 2 నుండి 4 వరకు జరుగనున్న 70వ రాష్ట్ర స్థాయి సీనియర్ కబడ్డీ పోటీలలో పాల్గొనేందుకు ఎంపికయిన జిల్లా స్థాయి సీనియర్ కబడ్డీ జట్టు సభ్యులు మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో ఆ రెండు రోజుల నుండి ముమ్మరంగా ప్రాక్టీస్ చేస్తున్నారు. గోవర్ధనగిరిలో మ్యాట్ పై షూతో ప్రాక్టీస్ చేస్తున్న సీనియర్ కబడ్డీ జట్టు ఆట తీరును తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి తోటకూరి గట్టయ్య యాదవ్ గురువారం ఏ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆటలో వ్యవహరించాల్సిన మెళు కువలను ఆయన క్రీడాకారులకు వివరించారు. కార్యక్రమంలో జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఛైర్మన్ వై, కుమార్ గౌడ్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల సారంగపాణి, కోశాధికారి ఎదునూరి ఉప్పలయ్య, సంయుక్త కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# " పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా బిఆర్ఎస్ పార్టీ గెలవదు"

- అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ని ప్రజలు అసహ్యించుకున్నారు
- అధికారం పోయిందని మెంటల్ వచ్చినట్టు మాట్లాడుతున్నారు.....
- కేవలం వారి దాయాదుల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు.....
- ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుల ఊబిలో నెట్టిన బీఆర్ఎస్....
- కాళేశ్వరం ప్రాజెక్టును పరిశీలించాలని పిలిచినప్పుడు రాకుండా నాటకాల...?
- మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కొత్తగూడెం జడ్పీ చైర్మన్ కేసీఆర్



భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ ఫిబ్రవరి. 29/ అక్షరం న్యూస్‌బీ ఎన్నికల్లో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో నాలుగు గ్యారంటీలను ప్రజలకు అందించామని మిగిలిన రెండు గ్యారెంటీ లను కూడా త్వరలో అందిస్తామని రెవెన్యూ, గృనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భద్రాద్రి జిల్లా పర్యటనలో భాగంగా పాల్వంచ శ్రీనివాస కాలనీలోని ఆంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రధాన అనుచరుడు తెలంగాణ ఉద్యమ కారుడు విద్యార్థి విభాగం నాయకుడు చీకటి కార్తిక్ కుటుంభ సభ్యులతో కాసేపు గడిపారు. అనంతరం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని పొంగులేటి క్యాంపు కార్యాలయం చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఇతర అధికారు లు మర్యాదపూర్వకంగా కలుసుకున్న అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ...మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని కోరి తెచ్చుకున్నారని, మార్పు కావాలని తెలంగాణ రాష్ట్ర యావత్ ప్రజానీకం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత గత ప్రభుత్వం ప్రజల అభిప్రాయానికి కాకుండా వారి స్వార్థం కోసం స్వలాభం కోసం కేవలం వారి దాయాదుల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని విమర్శించారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, ప్రజల ప్రభుత్వమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పు చేసి ప్రతి తెలంగాణ పౌరుడుపై లక్షలాది రూపాయలు అప్పుల భారాన్ని మోపిందని ,గత ప్రభుత్వం టిఎస్పిఎస్ ద్వారా లీకుల ప్రభుత్వంగా తయారయ్యిందని, అసెంబ్లీ సాక్షిగా ఇందిరమ్మ రాజ్యంలో గత ప్రభుత్వం ఏదైతే దోపిడీ చేసిన అంశాలపై శ్వేత పత్రం ద్వారా నాలుగు కోట్ల మంది ప్రజల ముందు పెట్టామని, కాళేశ్వరం ప్రాజెక్టులపై అవినీతి జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం నిజాయితీగా చెప్పడమే కాకుండా, అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నాయకులను పిలిచి కాళేశ్వరం పోదామంటే కాళేశ్వరం రావటానికి ఓపిక లేదు కానీ, 200 కిలోమీటర్లు దూరం ఉన్న నల్లగొండ లో మీటింగ్ పెట్టి కాళేశ్వరం ఏముంది బొందలగడ్డ అని ఉచ్చరణ చేయటానికి కూడా వీలు కానీ పదాలు మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ మాట్లాడారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును పరిశీలించాలని పిలిచినప్పుడు రాకుండా ఇప్పుడు బీఆర్ఎస్ వాళ్ళు నాటకాలు అడుతున్నారన్నారు.

## మొదటి సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పాం

గత ఎన్నికల టైం లో ఏవైతే కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చామో ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే నాలుగు గారెంటీలను ప్రజలకు అందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆ ర్ టీ స సీ







బస్సులో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయల ఉచిత వైద్యం, పేదవాడి ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంట్, కట్టెల పొయ్యిపై ఆడబిడ్డలు ఇబ్బందులు పడుతున్నారని 1300 వందల రూపాయల గ్యాస్ మొద్దు 500 రూపాయలకే ఇస్తున్నామని, ఇవే కాకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పాము, గడిచిన 70 రోజుల్లో సుమారు 18,500 ఉద్యోగాలు ఇవ్వడమే కాకుండా రెండవ తారీకు మార్చి 2న 6,200 ఉద్యోగాలు



ఇవ్వబోతున్నామన్నారు. మూడు నెలల లోపే ఈ ప్రభుత్వం పాతికవేల ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని, అదే రకంగా కనీవినీ ఎరగని రీతిలో ఈరోజే మెగా డీఎస్సీ ద్వారా 1,162 ఉద్యోగాలు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, గత ప్రభుత్వం టిఎస్పిఎస్ ద్వారా పేపర్ లీకుల ప్రభుత్వంగా మారిందని, టీఎస్పీఎస్‌ఏ ని ప్రక్షాళన చేసి మంచి రిటైర్డ్ ఉద్యోగస్తులను టిఎస్పిఎస్సి లో పెట్టి మెగా డీఎస్సీ లాంటి నోటిఫికేషన్ తో పాటు మరెన్నో నోటిఫికేషన్ పిలవడం జరిగిందని, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ని ప్రజలు అసహ్యించుకున్నారని, రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లోనూ బీఆర్ ఎస్ ఒక్క సీట్ అంటే ఒక్క సీటు కూడా గెలవదని, గెలిచేది ప్రజల దీవెనలతో ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ పార్టీ అని, దేశంలో ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ మాత్రమే నని, ఈ రాష్ట్రం అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ కార్యక్రమాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని , ముఖ్యమంత్రి, మంత్రులు ప్రజలకు అందుబాటులో ఉంటున్నాం ప్రజల కష్టసుఖాల్లో భాగ స్వాములవుతున్నామన్నారు. అధికారం చేయి జారిపోయింది కదా అని బిఆర్ఎస్ నాయకులు ఏదో మెంటల్ వచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు.

## మంత్రి పొంగులేటి సమక్షంలో భారీ చేరికలు ,బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పిన జడ్పీ చైర్మన్

భద్రాద్రి జిల్లా పర్యటనలో భాగంగా చుంచుపల్లి మండలంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో భారీ చేరికలు జరిగాయి. బీఆర్ ఎస్ పార్టీలో కీలక నేతగా వెలిగిన కొత్తగూడెం ప్రజలు పిలుచుకునే జడ్పీ చైర్మన్ (కేసీఆర్ )కంచర్ల చంద్రశేఖర్ రావు బీఆర్ ఎస్ కు గుడ్ బై చెప్పి మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయనకు మంత్రి పొంగులేటి కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కొత్తగూడెం కు చెందిన పలువురు కౌన్సిలర్లు ,కీలక నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీలను, అభివృద్ధి చేసే సత్తా కాంగ్రెస్ పార్టీకె సాధ్యమని కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ,కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాముల ,డాక్టర్ శంకర్ నాయక్ ,ఆళ్లపల్లి మురళి ,తూము చౌదరి, నాగేంద్ర త్రివేది ,చీకటి కార్తిక్ తదితర కార్మిక నేతలు, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ కళాశాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి...

మంత్రి తుమ్మల నాగేశ్వరావు



ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 29 (అక్షరంన్యూస్)

ఖమ్మం మెడికల్ కాలేజీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు ద్రుమతారు కన్సల్టెన్సీ వారు వ్యవసాయ శాఖ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ని, కల్సి, ఖమ్మం జిల్లాలో చేపట్టే మెడికల్ కాలేజీ శాశ్వత భవన నిర్మాణాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఇప్పటికే మెడికల్ కాలేజీలో మొదటి విధ్య సంవత్సరము ఆరంభించబడి నందున, ఈ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని అధే విధంగా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు.ప్రస్తుతం మెడికల్ కాలేజీ నిర్వహణకు పాత కలెక్టరేట్ భవనాన్ని వాడుతున్నరని, కొత్త భవన నిర్మాణానికి 5 ఎకరాలు స్థలం అందుబాటులో ఉన్నదని మెడికల్ కాలేజీ భవనము వసతి గృహము, ప్రిన్సిపాల్ క్వార్టర్స్ నిర్మాణాలు ప్రస్తుతము చేపట్టుచున్నామని సంస్థ ప్రతినిధులు తెలుపగా, జిల్లా కలెక్టర్, ఖమ్మం ని సంప్రదించి, భవిష్యత్తు అవసరాలకు సరిపడ నిర్మాణాలు అనగా రెసిడెంట్ డాక్టర్స్ మరియు భోధన సిబ్బంది వసతి గృహాలు మరియు మెడికల్ కాలేజీ అనుబంధ భవన నిర్మాణాలు, వీటన్ని%శీ%టినీ పరిగాణలోనికి తీసుకొని అందుబాటులో ఉన్న స్థలవైశాల్యమును బట్టి పుర ప్రముఖుల అభిప్రాయాలను సేకరించి నిర్ణయం తీసుకొని ఆధునిక హంగులతో విశాల ప్రదేశంలో నిర్మాణం జరగాలని రాష్ట్రములోని ఒక ప్రముఖ వైద్య కళాశాలగా ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలను రూపొందించాలని వారిని ఆదేశించారు.

## శ్రీవిష్ణు చిత్ర టైటిల్ స్వాగ్

ఫిబ్రవరి 29 (అక్షరంన్యూస్)

రొటీన్ సినిమాలకు భిన్నంగా తనకంటూ డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ హిట్లు కొట్టే టాలీవుడ్ హీరో శ్రీ విష్ణు తన 40వ పుట్టినరోజు నేడు ఈ సందర్భంగా తన కొత్త సినిమాను అనౌన్స్ చేశాడు . శ్రీ విష్ణు ప్రస్తుతం ఓ భీమ్ బుష్ అంటూ ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా లైన్‌లో ఉండగానే మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వ ప్రసాద్ నిర్మాతగా శ్రీ విష్ణు తన తదుపరి ప్రాజెక్ట్‌ను చేయబోతున్నాడు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాకు స్వాగ్ అనే టైటిల్‌ను అనౌన్స్ చేసినట్లు చిత్ర యూనిట్ ప్రకటించారు. ఈ సందర్భంగా టైటిల్ అనౌన్స్మెంట్ గ్లింప్స్ ను రిలీజ్ చేసి బర్త్ డే విషెస్ తెలిపారు. బోరింగ్ కథలకు టాటా చెబుతూ! సరికొత్త పంథాలో అచ్చ తెలుగు సినిమా శ్వాగణిక వంశానికి స్వాగతం అంటూ గ్లింప్స్ ను షేర్ చేశారు. ఈ సినిమా చారిత్రక నేపథ్యం ఉన్న శ్వాగణిక వంశం కథ అని మేకర్స్ అనౌన్స్ చేశారు. కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో రానున్న ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. ఇక ఈ సినిమాకు హసిత్ గోలి దర్శకత్వం వహించబోతున్నాడు. వివేక్ సాగర్ సంగీతం అందిస్తుండగా.. వేద రామన్ శంకరన్ సినిమాటోగ్రఫర్ గా వ్యవహరిస్తున్నారు. హీరో శ్రీవిష్ణు, దర్శకుడు హసిత్ గోలి ఫస్ట్ కొలాబరేషన్‌లో వచ్చిన 'రాజ రాజ చోర' చిత్రం నవ్వుల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ప్రముఖ నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ నిర్మించబోయే కొత్త చిత్రం కోసం మళ్లీ వీరు కలిశారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ఈ బ్యానర్‌లో రూపుదిద్దుకుంటోన్న ఈ ప్రొడక్షన్ నెం 32 చిత్రానికి 'స్వాగ్' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ.. స్టోరీ ఆఫ్ ది టైటిల్ 'స్వాగ్' వీడియోను మేకర్స్ విడుదల చేశారు.

## దృశ్యం రీమేక్‌కు హాలీవుడ్ సంస్థ అంగీకారం

ఫిబ్రవరి 29 (అక్షరంన్యూస్)



మలయాళ, తెలుగు, హిందీ భాషల్లో ఘనవిజయం సాధించిన చిత్రం 'దృశ్యం' ఇప్పటికే పలు రికార్డులను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం రీమేక్‌లలో మరో ఘనత సాధించింది. ఏకంగా హాలీవుడ్ నిర్మాణ సంస్థ ఈ చిత్రాన్ని ఇంగ్లిష్, స్పానిష్‌లలో రీమేక్ చేయనున్నట్లు ప్రకటించింది. దీంతో హాలీవుడ్‌లో రీమేక్ కానున్న మొదటి భారతీయ చిత్రంగా 'దృశ్యం' నిలిచింది. తొలుత మలయాళంలో రూపొందిన ఈ సినిమా అదే పేరుతో తెలుగు, హిందీలో, 'దృశ్య' పేరుతో కన్నడలో, 'పాపనాశం' పేరుతో తమిళ్‌లో తెరకెక్కి సత్తా చాటింది. దానికి సీక్వెల్‌గా రూపొందిన 'దృశ్యం 2' కూడా విజయవంతమైంది. దీంతో ఈ సిరీస్ చిత్రాల కథలు కొరియన్‌లో రీమేక్ చేశారు. అక్కడ కూడా భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు హాలీవుడ్‌లో ప్రసిద్ధి చెందిన గల్ఫ్ స్ట్రీమ్ పిక్చర్స్, మరో నిర్మాణ సంస్థతో కలిసి 'దృశ్యం' కథలను హాలీవుడ్ ప్రేక్షకులకు అందించనుంది. ఇండియన్ సినిమా నిర్మాణ సంస్థ పనోరమ స్టూడియోస్ నుంచి ఈ చిత్రాల అంతర్జాతీయ రీమేక్ హక్కులను ఆ సంస్థ సొంతం చేసుకుంది. దీంతో హాలీవుడ్ 'దృశ్యం'లో నటీనటులుగా ఎవరు కనిపించనున్నారన్నది ప్రస్తుతం ఆసక్తిగా మారింది.

ముందుగా.. 'దృశ్యం'ని మోహన్‌లాల్, మీనా ప్రధాన పాత్రల్లో దర్శకుడు జీతూ జోసెఫ్ తెరకెక్కించారు. తెలుగులో వెంకటేశ్ హీరోగా శ్రీప్రియ పార్ట్ 1 తెరకెక్కించగా, పార్ట్ 2ను జీతూ జోసెఫ్ తెరకెక్కించారు. హిందీలో అజయ్ దేవ్‌గణ్, శ్రియ ప్రధాన పాత్రల్లో నటించారు. వేర్వేరు దర్శకులు వాటిని రూపొందించారు.

తమిళ్ విషయానికొస్తే.. కమల్ హాసన్, గౌతమి ప్రధాన పాత్రల్లో నటించారు. త్వరలోనే మలయాళంలో 'దృశ్యం 3' రానుంది.

## వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలి...

- పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ ఫిబ్రవరి 29:** వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులకు పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి సూచించారు. గురువారం పురపాలక సంఘ కార్యాలయంలో త్రాగునీటి సరఫరా వేసవి కార్యాచరణ పై ప్రణాళిక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ రానున్న వేసవికాలంలో పురపాలక సంఘ పరిధిలోని ఏ ప్రాంతంలో కానీ మంచినీటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. మంచోడు సమస్య తలెత్తకుండా ఉండేందుకు ముందస్తుగా తగు ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కమిషనర్ నోముల రవీందర్ యాదవ్, డి ఈ ఉపేందర్, టి పి ఎస్ ప్రవీణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్మాన సభకు వేం నరేందర్ రెడ్డికి ఆహ్వానం



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ ఫిబ్రవరి 29:** ఈనెల 3 జరగనున్న సన్మాన సభకు ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు ఆహ్వానించారు. గురువారం హైదరాబాద్ సెక్రటేరియట్ మంత్రి కార్యాలయంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మార్చి 3వ తేదీన అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ జిల్లా నుండి గెలుపొందిన ఎమ్మెల్యేలకు, ఇన్చార్జ్ మంత్రులకు సన్మాన సభ కార్యక్రమం ఉన్నందున ఈ సన్మాన కార్యక్రమానికి రావాలని మర్యాదపూర్వకంగా ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డికి ఆహ్వాన పత్రికను లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ పదవ వార్డ్ కౌన్సిలర్ భూక్య శ్రీను నాయక్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బోడ రవి నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ టౌన్ కార్యదర్శి కిరణ్ నాయక్ అందజేశారు.

## హరికృష్ణ గౌడ్ మృత దేహానికి నివాళులు అర్పించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్ /ఫిబ్రవరి 29 అక్షరం న్యూస్:** మండలంలోని రాజుపేట గ్రామంలో తండ హరికృష్ణ గౌడ్ అనారోగ్యంతో గురువారం మరణించడం జరిగింది. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హరికృష్ణ గౌడ్ పార్తీహ దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం కీ. శే. హరికృష్ణ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల సాంబయ్య గౌడ్, కక్కేర్ల యాదగిరి గౌడ్, రాజు పేట అధ్యక్షులు, కార్యదర్శులు గొల్లపెల్లి సురేష్ గౌడ్, తడుక శ్రీనివాస్ గౌడ్,జగిత్యాల ఈఓ పిఆర్డి తండ జగదీశ్ గౌడ్,అనంతుల రమేష్ గౌడ్, మదూరి యాదగిగౌడ్, తండ శ్రీధర్ గౌడ్, సారంగపాణి గౌడ్, లింగాల అనిల్, వడ్లకొండ సతీష్ గౌడ్, వడ్లకొండ సంతోష్ గౌడ్, ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మదర్ తెరిసా కాలేజీలో డిప్లొమ, పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ విద్యార్థుల వార్షికోత్సవ వేడుకలు



**పెద్దపల్లి రూరల్ ఫిబ్రవరి 29 అక్షరం న్యూస్:** మదర్ తెరిసా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో డిప్లమా పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ విద్యార్థుల వైబ్రేన్స్ ద స్పిరిట్ ఆఫ్ ఎం టి ఈ సి పేరున వార్షికోత్సవం జరిగినది ఈ వార్షికోత్సవంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు 2023 24 సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ మరియు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు .ఈ సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలలో తమ విద్యార్థులకు స్టేట్ ఫస్ట్ ర్యాంకు లభించినదని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తడుపునూరి శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను పిలిచి వారికి కూడా సన్మానం చేశారు 25 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో తమ కళాశాలను స్థాపించి ప్రతి సంవత్సరము కూడా విద్యార్థులకు ఉత్తమ అవకాశాలు దొరికే బ్రాంచ్లను ప్రవేశపెడుతూ తమ కళాశాల ప్రత్యేకతను చాటుకుందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు ఈ కళాశాలను వ్యవస్థాపక అధ్యక్షుడు ఎడవల్లి కృష్ణ గారు మరియు ప్రస్తుత చైర్మన్ ఎడవల్లి నవీన్ కుమార్ డైరెక్టర్ నవత గార్ల పర్యవేక్షణలో ప్రస్తుతము తెలంగాణలో డిప్లమా బిటెక్ ఎంటెక్ ఎంబీఏ కోర్సులు కలిగిన అతికొద్ది కళాశాలలో తమది ఒక కళాశాల అని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్లమా విభాగాధిపతులు ఇజాజ్ ఖాన్ అనిల్ ఆర్షియా భరత్ శ్రీధర్ అకౌంట్స్ ఆఫీసర్ పవన్ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు

# హమాస్‌ను ఆయుధం పట్టేలా చేసింది ఎవరు?





**- స్వదేశ రక్షణ కోసం చేస్తున్న పోరాటం తీవ్రవాదామా !**

**- ప్రపంచ పటం నుంచి పాలస్తీనా కనుమరుగయ్యేనా ?**

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),ఫిబ్రవరి 29,అక్షరం న్యూస్:** ఒకానొక ఊర్లో మాకు నిలువ నీడ లేదు మాకు కాస్త ఉండటానికి కొంత చోటు ఇప్పించి ఆదుకొమ్మని, ఎక్కడి నుండో వచ్చిన ఓ అనాథ గుంపు ఆ ప్రాంత పెద్దల్ని ప్రాధేయపడుతుంది.మానవ విలువలను గౌరవిస్తూ, నిలువ నీడ లేని ఆ దిమ్మరులకు ఆ ప్రాంతం లో ఆశ్రయమిస్తారు. కాలం గడుస్తూ వస్తుంది. ఆ దిమ్మరుల గుంపు క్రమంగా బలాన్ని పెంచుకుంటుంది.తమకు నీడ నిచ్చిన ఆ ప్రాంతం గతం లో మా పూర్వీకుల పవిత్ర స్థలమని ఆ ప్రాంతం పై తమకే హక్కు, అధికారాలు ఉన్నాయని,ఆ ప్రాంతం ఖాళీ చేసి మాకిచ్చేయాలని, ఆశ్రయం కల్పించిన వారి ఇళ్లను సైతం కబ్జా చేసుకోవడం మొదలు పెట్టింది, వారి దేశ భూభాగాన్ని ఆక్రమిస్తూ ఆశ్రయం ఇచ్చిన పాపానికి నిలువ నీడ లేకుండా చేసి, ఆ దేశ మూడు వంతుల భూబాగాన్నిస్వంతం చేసుకుంటుంది. ఇదీ సింపుల్ గా పాలస్తీన్, ఇజ్రాయిల్ దేశాల చరిత్ర. ఈ మొత్తం కథలో ఎక్కడ నుండో వచ్చినవారు యూదులైతే. వారికి ఆశ్రయం కల్పించిన ప్రాంతం వారు పాలస్తీనియన్లు. అన్యాయంగా ఆక్రమించిన ఆ ప్రాంతమే ఇప్పుడున్న ఇజ్రాయిల్.తమ దేశాన్ని, భూములను, ఇళ్లను అన్యాయంగా కబ్జా చేసినందుకు గాను కడుపు మండి ఎదురు తిరిగిన వారే “హమాస్.ఇంకాస్త చరిత్ర లో వెనక్కి వెళితే హిట్లర్ చేతిలో నరకయాతనలు అనుభవించి చంపబడిన తరువాత మిగిలిన కొందరు యూదులు నిలువ నీడ లేక ప్రపంచం అంతా చెల్లా చేదరై పోయారు,అందులో కొందరు పాలస్తీనా కు ఆశ్రయం కోసం వచ్చారు. జాలిపడి పాలస్తీనాలోని అరబ్బులు వారికి ఆశ్రయం కల్పించారు.1947 కు ముందు ప్రపంచ పటంలో ఇజ్రాయిల్ అనే దేశమే లేదు. కాల క్రమేణా తమ ఆక్రమణ కు అడ్డు వచ్చిన పాలస్తీనియన్లను హింసలకు గురి చేస్తూ, చంపేస్తూ,ఓ దేశంగా ప్రకటించుకున్నారు.ఇప్పటికే ప్రపంచం లోని కొన్ని దేశాలు ఇజ్రాయిల్ ను ఒక దేశంగా గుర్తించవు,ఈ విధంగా పాలస్తీనియన్ ఊత కోచతో ఇజ్రాయిల్ అనే దేశం వెలిసింది.తమకు జరుగుతున్న అన్యాయానికి,తమ మాతృ భూమి ఆక్రమణకు ఎదురొడ్డి ఆయుధాలు చేపట్టిన హమాస్ సైనికులను .కట్టడి చేయడానికి ఇజ్రాయిల్ తనకు అనుకూలంగా ఉన్న దేశాలతో హమాస్ అనే సంస్థ ను తీవ్రవాద సంస్థ గా ప్రకటింప చేసింది. అగ్ర రాజ్యం అమెరికా కూడక అనుకూలంగా ఉండటం తో ఇజ్రాయిల్ కు అడ్డు అదుపు లేకుండా పోయింది. పాలస్తీనా భూభాగంలోకి చొచ్చుకుపోయి స్థానికుల పై దాడి చేయడం, అందుకు ప్రతీకార చర్యగా హమాస్’చేసే దాడులను అంతర్జాతీయ సమాజం ముందు హమాస్ తమ పై దాడులు చేస్తుందని నమ్మ బలికించింది,ఇస్లామోఫోబియా పెంచి పోషించే దేశాలు ,వారి వార్తా మాధ్యమాలు, ఇజ్రాయిల్ కు సపోర్ట్ గా నిలిచాయి.ఆ తర్వాత, అదుపు లేని ఆక్రమణ,తో విచ్చలవిడిగా యువకుల్ని చంపడం, భూభాగాలను ఆక్రమించుకోవడం మొదలయ్యింది.గ్రేటర్ ఇజ్రాయిల్’గా తమ దేశాన్ని విస్తరించడం ముఖ్య ఉద్దేశ్యం.ఇప్పటి వరకు మూడు వంతుల పాలస్తీనా భూబాగం ఇజ్రాయిల్ వశం అయింది.మిగిలిన భూ భాగాన్ని కాపాడు కోవడం కోసం చేతికందిన రాళ్ళతో ప్రజలు,పిల్లలు , ఇజ్రాయిల్ ట్యాంకులను ఎదుర్కొంటున్నారు.ఇంత జరుగుతున్నా అంతర్జాతీయ సమాజం చూస్తుండటం మానవ విలువలకే సిగ్గు చేటు. వేలాది మంది పాలస్తీనా పౌరులు ఇజ్రాయిల్ జెళ్ళ లో సంవత్సరాలు గా మగ్గుతున్నారు.లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు.అయినా రణం సాగుతూనే ఉంది.మన దేశం లో చరిత్ర తెలియని కొందరు వాట్సాప్ గ్రూపుల్లో,సోషల్ మీడియాలో తెగ సానుభూతి చూపిస్తూ,ఆవేశ పడుతున్నారు. ఇజ్రాయిల్ కు మద్దతు పలుకుతున్న వారు ముందుగా పాలస్తీనా, ఇజ్రాయిల్ చరిత్ర తెలుసుకోవాలి. మన దేశం, గాంధీలతో సహ వాజ్ పాయి కూడా ఇజ్రాయిల్ ఆక్రమణ ను ఖండిచారు, పాలస్తీనాకు తమ మద్దతు తెలిపారనే విషయం మనం మరచి పోకూడదు.మణిపూర్ లో స్త్రీలను బహిరంగంగా వివస్త్రను చేసి నగ్న ఊరేగింపులు చేసినా స్పందించని మన నాయకులు ఎక్కడో ఉన్న ఇజ్రాయిల్ కు అండగా మాట్లాడటం సిగ్గు చేటు. తమకు ఆశ్రయం కల్పించిన పాలస్తీనియన్ భూభాగాన్ని ఆక్రమించి, వారిని ఆయుధం పట్టేలా చేసిన ఇజ్రాయిల్ ఉగ్రవాదులా ! మా లేక తమ భూభాగాన్ని అన్యాయంగా కబ్జా చేసిన వారికి ఎదురొడ్డి పోరాడుతున్న హమాస్ ఉగ్రవాదులా !ఈ దాడులు ఇలాగే కొనసాగితే ప్రపంచ పటంలో పాలస్తీనా అనే దేశం కూడా బహుశా ఉండదేమో !

## పినపాక బ్రిడ్జిపై తీసిన గుంతలు వెంటనే పూడ్చాలి





**- సిపిఎం..**

**- నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి..**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు**

**ఖమ్మం/వైరా ఫిబ్రవరి 29 (అక్షరంన్యూస్) వైరా :** ఖమ్మం నుంచి రాజమండ్రి జాతీయ రహదారి పినపాక బ్రిడ్జి పై అధికారులు తీసిన గుంతలు వెంటనే పూడ్చాలి అని, ప్రమాదపు పరిస్థితుల్లో ఉన్న బ్రిడ్జి కి ప్రత్యామ్నాయం గా నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం పినపాక బ్రిడ్జి పై అధికారులు రెండు వారాల క్రితం తీసి ఎలాంటి మర్మమతులు చేయకుండా వదిలేసిన గుంతలు వద్ద సిపిఎం వైరా మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు మాట్లాడుతూ పినపాక బ్రిడ్జి పై గుంతలు మూలంగా అనేకమంది ప్రమాదాలకు గురి అయిన అధికారులు స్పందించడం లేదని అన్నారు, 1990 దశకం ప్రారంభంలో నిర్మాణం చేసిన బ్రిడ్జి ప్రమాదపు పరిస్థితుల్లో ఉందని భారీ వాహనాలు బ్రిడ్జి పై నుంచి వెళ్ళే టప్పుడు బ్రిడ్జి మొత్తం షేక్ అవుతుంది అని వెంటనే నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విప్పలమడక మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, నీటి సంఘం మాజీ ఛైర్మన్ కొల్లా వెంకటేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బాజ్జోజ్ రమణ, కోటా ప్రేమ్, పుప్పాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాడిన...

**- కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షం లో వున్నప్పుడు ప్రజా సమస్యలపై పోరాడిన తనకే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని**

**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ని కోరిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యాక్షుడు సంభోజి సునీల్**

**-ప్రజా సమస్యల మీద ఎన్నో సార్లు బైండోవర్ అయినాను, ఎన్నో సార్లు ధర్నాలు, రాస్తారోకోలు చేసిన**

**-తనకే మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వాలని**

**-ఎమ్మెల్యే కి వినతిపత్రం అందచేసిన సంభోజి సునీల్**

**-ఒకవేళ చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ రిజర్వేషన్ అయితే మాత్రం**

**-తనకే మార్కెట్ చైర్మన్ ఇవ్వాలని ఎమ్మెల్యే కోరిన సునీల్**



**చొప్పదండి /కరీంనగర్, ఫిబ్రవరి 28 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ని తనకే ఇవ్వాలని చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యాయక్షుడు సంబోజి సునీల్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ని కొరినారు .తను కాంగ్రెస్ చొప్పదండి మండల ఉపాధ్యక్షుడిగా, చొప్పదండి పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్నానని సంభోజీ సునీల్ తెలిపారు . ఈ యొక్క చొప్పదండి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎంపికలో తనకు మొదటి ప్రదాన్యత ఇవ్వాలని , స్థానికుడైన,అలాగే చొప్పదండి పట్టణ వాసిని అయిన తనకు చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అవకాశం తనకే ఇవ్వాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి వినతి పత్రం అందచేశారు . గతంలో పార్టీ ప్రతిపక్షం లో వున్నప్పుడు, పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు, పార్టీ కోసం నిరంతరం పోరాడుతూ, ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం నిరంతరం పనిచేస్తు పోరాడుతూ, ప్రజా సమస్యల మీద, గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల మీద ధర్నాలు , రాస్తారోకోలు, వివిధ కార్యక్రమాలు చేసినానని,అలాగే పోలీసులు తనను అరెస్టు చేసి తన మీద కేసులు అయిన సందర్భాలు వున్నాయని అన్నారు.అలాగే ఎన్నోసార్లు గత ప్రభుత్వం లోని ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు కరీంనగర్, చొప్పదండి పర్యటన లకు వచ్చినప్పుడు ఎన్నోసార్లు బైండోవర్ ఆయిన సందర్భాలు వున్నాయి, అప్పుడు ఉన్న అధికార బీఆర్ఎస్ పార్టీ వాళ్లకు భయపడకుండా , బీఆర్ఎస్ పార్టీ వాళ్ళ, ఇతరులు తనపై బెదిరింపులకు పాల్పడినా కూడా భయ పడకుండా ప్రజా సమస్యల పైన నేను పోరాడినానని శంభోజీ సునీల్ తెలిపారు.కావున కాంగ్రెస్ పార్టీకి తను చేసిన సేవలను గుర్తించి చొప్పదండి వ్యవసాయం మార్కెట్ చైర్మన్ పదవి తనకే ఇవ్వాలని చొప్పదండి ఎమ్మెల్యే ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని సునీల్ అన్నారు. ఒకవేళ చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎస్సీ రిజర్వేషన్ అయితే మాత్రం కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షం లో వున్నప్పుడు ప్రజా సమస్యల పై నిరంతరం కొట్లాడిన, అలాగే కాంగ్రెస్ పార్టీకి ఇంతటి సేవ చేసిన మొదటి ప్రాదాన్యత గా తనకే మార్కెట్ కమిటీ చైర్మన్ గా అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే ని సునీల్ కోరారు.

## అయోధ్య రాముడి దర్శనానికి వెళ్ళిన తల్లాడ మండల రామ భక్తులు..





**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 29 (అక్షరంన్యూస్):** గత నెల 22వ తారీఖున ప్రారంభమైన అయోధ్య లో బాలక్ రామ్ దర్శనానికి భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఖమ్మం నుండి బయలుదేరిన ఆశ్రా రైలులో తల్లాడ నుంచి రామభక్తులు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో మండలములోని గోపాలపేట అన్నారుగూడెం బాలంపేట మల్లారం కలకూడం గూడూరు మిట్టపల్లి గ్రామాల నుండి భక్తులు ఆశ్రారైయిలులో తరలి వెళ్లారు. ఈ యాత్రలో ఆపతి వెంకట రామారావు, చిట్టెం నరసింహారావు, కొమ్మినేని బాబురావు, దుగ్గిదేవర శ్రీరామ్, చౌడ నాగేశ్వరరావు, దొడ్డ రామకృష్ణ అనుమలు వెంకటేశ్వరరావు, భక్తులు ఈ యాత్రలో వెళ్లారు.

## కులవివక్షత చూపిస్తే చట్టపరమైన చర్యలు



**జ్యోతి నగర్ ఫిబ్రవరి 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** కట్ట పరమైన చర్యలు తీసుకుంటామని రామగుండం తహశీల్దారు కుమార స్వామి,రామగుండం మునిస్పల్ కమిషనర్ శ్రీకాంత్ అన్నారు.సివిల్ రైట్స్ డే ను పురస్కరించుకొని ఎన్టీపీసీ మేడిపల్లి గ్రామం రైతు వేదికలో గురువారం ప్రత్యేక కార్యక్రమాన్నినిర్వహించారు.ఎస్ సి ఎస్ టి సబ్ ప్లాన్ నిధులు వారి కోసమే కర్చు చేస్తున్నాము అన్నారు. ప్రతినెలా 30న జిల్లా కేంద్రాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహిస్తున్నమని అన్నారు. సివిల్ రైట్స్ డేని మండల, గ్రామ స్థాయిలో నిర్వహిస్తే ప్రజల సమస్యలపై యంత్రాంగానికి స్పష్టత వస్తుందని అన్నారు.పథకాల అమలులో సత్వర నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందనీ తెలిపారు.కులాంతర వివాహాలు చేసుకొంటే ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు.ఉన్నత చదువులు విదేశాల్లో చేసువుకునేదుకు ప్రభుత్వం సహాయం చేస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో గిర్ద వారు వినోద్,మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రకాష్,సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సాయి కుమార్, కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్,, అంబేద్కర్ సంఘం నాయకులు తది తరులు పాల్గొన్నారు .

## జఫర్‌గడ్ నూతన ఎస్సైగా ఎస్.రవి బాధ్యతలు స్వీకరణ




**జఫర్‌గడ్, ఫిబ్రవరి29, అక్షరం న్యూస్ :** జనగామ జిల్లా జఫర్‌గడ్ నూతన ఎస్సైగా ఎస్.రవి యాదవ్ గురువారం బాధ్యతలు చేపట్టి విధుల్లో చేరారు.జఫర్ గడ్ ఎస్సైగా పనిచేసిన ఎం. మహేందర్ నెక్కొండ పోలీస్ స్టేషన్ కి బదిలీ పై వెళ్ళగా జఫర్ గడ్ నూతన ఎస్సైగా ఎస్.రవి యాదవ్ బాధ్యతలు స్వీకరించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన విషయలైనా తన దృష్టికి తీసుకువస్తే తగు చర్యలు తీసుకుంటానని అన్నారు.మండల ప్రజలు ఎప్పటికప్పుడు పోలీస్ వారి సహాయ సహకారాలను తీసుకోవడంతో పాటు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనబడితే నేరుగా పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని అన్నారు. అదేవిదంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పార్టీలకతీతంగా అందరూ సహకరించాలని కోరారు.

## సులభ పద్ధతిలో బోధన చేయాలి

**- జిల్లా విద్యాధికారి మాధవి.**
**- జీవశాస్త్ర ఉపాధ్యాయులకు సైన్స్ కిట్స్ పంపిణీ.**




**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 29 అక్షరం న్యూస్:** విద్యార్థులకు సులభ పద్ధతిలో విద్యా బోధన చేయాలని జిల్లా విద్యాధికారి మాధవి పిలుపునిచ్చారు పెద్దపల్లి పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర ఆవరణలో గురువారం సైన్స్ అకాడమీ హైదరాబాద్, టెక్ మహీంద్రా సహకారంతో ఐదు రోజులపాటు శిక్షణ పొందిన జీవశాస్త్ర ఉపాధ్యాయులకు సైన్స్ కిట్స్ పంపిణీ చేశారు ముఖ్యఅతిథిగా హాజరైన డిఈఓ మాట్లాడుతూ సైన్స్ కిట్స్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పిఎం షేక్ మాట్లాడుతూ ఉత్సాహంతో పాఠశాల బోధన అభ్యసన కార్యక్రమాలు జరుగాలని శిక్షణలో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు సైన్స్ అకాడమీ ప్రతినిధి డాక్టర్ రేవతి అమీర్ అలీ టి.బి.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.అంజన్ కుమార్ ఎం. నరేష్ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కే. సురేంద్ర ప్రసాద్ ఎంటిఎస్ఈ సభ్యులు ఎస్ కృష్ణమోహన మూర్తి జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రామగుండం ఫర్టిలైజర్ కార్మికుల సమస్యలపై ఆర్ఎల్సికి ఫిర్యాదు



**జ్యోతి నగర్ ఫిబ్రవరి 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ( రామగుండం) లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై రీజనల్ లేబర్ కమిషనర్ సెంట్రల్ ను కలిసి ఫిర్యాదు చేసామని పెద్దపల్లి జిల్లా ఆధార్ కార్మిక సంఘం అధ్యక్షుడు కృష్ణ కార్యదర్శి చిలుక శంకర్ తెలిపారు. కార్మికులకు మినిమం వే జస్ చెల్లించాలని 8 గంటల పని విధానం ఉండాలని, నెలకు 26 రోజుల పని దినం కలిపించాలని, బ్యాగర్స్ స్టి కృర్స్ సమస్యలపై ఆర్ ఎఫ్ సి ఎల్ యజమాన్యం .కార్మికులపై పనిభారం పెంచుతున్న తీరును ఆర్ ఎల్ సి, ఏఎల్ సి కి వివరించడం జరిగింది అని అన్నారు ఈ సమస్యలపై అన్నింటిని విని సానుకూలంగా స్పందించారు అది పేర్కొన్నారు.యజమాన్యాలు కార్మికుల సమస్యలపై మొండితనాన్ని నిరంకుశత్వాన్ని విడనాడాలని పెద్దపెల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం అధ్యక్షులు ఐ కృష్ణ ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మికులంతా ఐఎఫ్టియు నాయకత్వం లొ యజమాన్య విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి రామ్ కి, పి శ్రీకాంత్, ఐ శ్రావణ్, కె రూపేష్, తిరుపతి, ఏ రాకేష్ , బి సంతోష్ పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షకు 5051 మంది హాజరు

**- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**
**- ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షకు హాజరు ...137 మంది విద్యార్థులు గైర్హాజరు**
**- హాజరు శాతం 97.35**

**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి -29 అక్షరం న్యూస్:** జిల్లాలో ఇంటర్ పరీక్ష 2వ రోజు ప్రశాంతంగా జరిగిందని, గురువారం రోజున ఇంటర్ రెండవ సంవత్సరం తెలుగు ,హిందీ, ఉర్దూ అరబిక్ మొదలగు ద్వితీయ శ్రేణి భాషల పరీక్ష జరగగా (5051)మంది పరీక్షకు హాజరు కాగా,(137) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గురువారం జనరల్, వొకేషనల్ కలిపి (5188) మంది ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్ష రాయాల్సి ఉండగా, జనరల్ అభ్యర్థులు (4139) మందికి గాను (4043) మంది హాజరు కాగా, (96) మంది గైర్హాజరు అయ్యారని, అలాగే వొకేషనల్ (1049) మందికి గాను (1008) మంది హాజరు కాగా (41) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. మొత్తంగా జిల్లాలో ఈ రోజు 97.35 శాతం హాజరయ్యారని, లిసుల్తానాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో మాల్ ప్రాక్టీస్ కు పాల్పడుతున్న ఒక విద్యార్థిని డిబార్ చేయడం జరిగిందనిలి, ప్రశాంతంగా పరీక్ష జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

# దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..



**- జిల్లా కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్**
**- దుండగులను వెంటనే శిక్షించాలి...**

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 29 (అక్షరంన్యూస్):** ప్రజాసేవే పరమావధిగ పనిచేస్తున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు, కొణిజర్ల సర్పంచ్ సూరంపల్లి రామారావు ను అభినందించాల్సింది పోయి ప్రతిపక్షాలు చేస్తున్న దాడిని మానుకోవాలని కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రామారావు రాజకీయ జీవితం ఒక తెరిచిన పుస్తకం అని మచ్చలేని రాజకీయ నేత అని అన్నారు. సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించి మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పదంలో నడిపిస్తుంటే అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు రామారావు పై హత్య ప్రయత్నం, కత్తులతో విచక్షణ రహితంగా గాయపరచి దాడి చేసిన దుండగులపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం చాలా బాధాకరం అని అన్నారు.

అదే విధంగా ఈ ఘటన జరగడం మూడోసారి అని అన్నారు, ఎవరో దుండగులు కాంగ్రెస్ నేతను గాయపరచడం చాలా బాధాకరం అని అన్నారు. ఎవరైతే దోషులు ఉన్నారో వాళ్లను కఠినంగా శిక్షించి మరల ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కాంగ్రెస్ తరపున కోరారు. తీవ్రంగా గాయపడి ఖమ్మంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామారావు ని ఆయన పరామర్శించారు, దాడి జరిగిన తీరుని అడిగి తెలుసుకున్నారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతిపక్షాల చిల్లర రాజకీయాల వల్ల రామారావు గౌరవ ప్రతిష్ట లకు ఎలాంటి భంగం కలిగించవని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని ప్రతిపక్షాలు గుర్తించాలన్నారు.

# ప్రభుత్వంతో మాట్లాడి ఇండ్ల పట్టాలు ఇప్పించండి

**- సిపిఐ నేత చాడ వెంకట్ రెడ్డికి గుడిసెవాసుల వినతి**



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 29 (అక్షరం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి తమకు ఇండ్ల పట్టాలు ఇప్పించాలని కోరుతూ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డికి గుడిసెవాసులు విజ్ఞప్తి చేసారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో పర్యటించిన ఆయన కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల సమీపంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలను కలిసారు. ఈ సందర్భంగా గుడిసెవాసులు తమకు ఇండ్ల పట్టాలు, కరెంటు, నీళ్ల వసతి కల్పించేందుకు ప్రభుత్వంతో మాట్లాడాలని కోరారు. నివాసానికి అవసరమయ్యే సౌకర్యాలు అందించేలా చొరవ చూపాలని, తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేసారు. చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇండ్ల పట్టాలు, గుడిసెల వద్ద మౌలిక వసతుల కోసం తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టే విధంగా తనవంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు మండలంలోని ములుకనూరు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త పెంటపూర్తి దివాకర్ రెడ్డి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, కొంగల రాంచంద్రారెడ్డి, మార్పు కృష్ణారెడ్డి, ఆదరి రమేష్, బాలరాజు, మార్పు సంజీవరెడ్డి, కిషన్, నుందు కుమారస్వామి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# న్యూడెమోక్రసీ పార్టీకి రాజీనామా చేసి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీలో చేరిక..



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 29 (అక్షరంన్యూస్):** న్యూడెమోక్రసీ కామేపల్లి మండల నాయకులు సోమనబోయిన ఉపేందర్, భూక్యా శ్రీహరి లు న్యూడెమోకసి పార్టీకి రాజీనామా చేసి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) లో చేరారు. గురువారం స్థానిక కామేపల్లి మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ముఖ్య కార్యకర్తల సమావేశంలో కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామానికి చెందిన సోమనబోయిన ఉపేందర్, లాలియా తండా కు చెందిన భూక్యా శ్రీహరి లు న్యూడెమోకసి పార్టీకి రాజీనామా చేసి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీలో ఆ పార్టీ మండల కమిటీ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కారేపల్లి కామేపల్లి సంయుక్త మండలాల కమిటీ కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎన్ వి రాకేష్, డివిజన్ నాయకులు గుగులోతు తేజ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి నిజమైన ప్రజాపంథా అవసర నేపథ్యం ఉన్నది. భారతదేశ భౌతిక పరిస్థితులకు అనుగుణంగా ప్రజా పోరాటాలు నిర్మించాల్సిన అవసరం కూడా ఉన్నది. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా )ఆ వెలుగులో కొనసాగుతున్నది. పెట్టుబడి దారీ సమాజం వైపు ప్రయాణం చేస్తున్న భారతదేశంలో దానికి తగ్గట్టుగా ఉద్యమ కార్యాచరణ పోరాట పందాను రూపొందించుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వద్దే వెంకటేశ్వర్లు,చల్లా రాజు, సత్తిరెడ్డి, భాస్కర్, వేములపల్లి వీరన్న, రావుల నాగేశ్వరరావు కొయ్యల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్‌ని శాలువాతో సన్మానించిన మాజీ సర్పంచ్ ల సంక్షేమ సంఘం..



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 29 (అక్షరం న్యూస్):** తెలంగాణ మాజీ సర్పంచ్ ల సంక్షేమ సంఘం అధ్వర్యంలో వేములవాడ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ని శాలువా కప్పి మేమొంటో ఈస్తు సన్మానం చేయడం జరిగింది తదనంతరం వారితో మాట్లాడుతూ మార్చి లో హైదరాబాద్ లో జరగబోవు మాజీ సర్పంచుల ఆత్మీయ సమ్మేళన సభకు రావాలని పంచాయతీరాజ్ శాఖ మత్యులు సీతక్క ని శ్రీధర్ బాబు ని సభకు ముఖ్య అతిథి లుగా వచ్చే విధముగా ఒప్పించాలని అది శ్రీనివాస్ ని కోరడం జరిగింది వారు అందుకు సానుకూలంగా స్పందించి నారు ఇ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవస్థప అధ్యక్షులు బొడ్డు దేవయ్య ప్రధాన కార్యదర్శి ఎరెడ్డి మల్లారెడ్డి అధికార ప్రతినిధి సంపునరి మల్లేశం గౌడ్ గౌరవ సలహా దారులు చందనగిరి గోపాల్ రాష్ట్ర కార్యదర్శి బుర్ర మల్లేశం గౌడ్ కోన రావు పెట్ మండల అధ్యక్షులు బండ సత్తయ్య బోయిన్ పల్లి మండల అధ్యక్షులు కొప్పు మల్లేశం నియోజకవర్గం అధ్యక్షులు పిట్టల వెంకటేశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరెల్లి నారాయణ వేములవాడ మండల అధ్యక్షులు దొంతి మల్లారెడ్డి వెల్మాల బాల్ రెడ్డి ఏనుగుల న కనకయ్య చంటి దాస్. మీడియా ప్రతినిధి చిలుక బాబు పిల్లి కనకయ్య ముస్కం నందయ్య గౌడ్ ముస్కు శ్రీనివాస్ రెడ్డి బండ శ్రీనివాస్ అమరేందర్ రెడ్డి మంగళగిరి లక్ష్మాయ్యా సాయిని అంజయ్య తో పాటు ముప్పది మంది మాజీ సర్పంచులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం పనుల పరిశీలన

**నల్గొండ/ అడవిదేవులపల్లి/ ఫిబ్రవరి 29 /అక్షరం టౌన్ న్యూస్:**

అడవిదేవులపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులతో చేపడుతున్న పంట కాలువ పనులను అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ లావుడి సూర్య నాయక్ పరిశీలించి ఉపాధి కూలీలకు పనులపై కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చేవారం నుండి ప్రతి గ్రామంలో 200 మంది కూలీలకు పని కల్పించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట ఈసీ శంకర్ టెక్నికల్ అసిస్టెంట్ జానకి ఉన్నారు.

# విశ్వభారతి విద్యాసంస్థల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు హంగామా

**జ్యోతి నగర్ ఫిబ్రవరి 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** విశ్వ భారతి, నవోదయ, సెయింట్ జోసెఫ్ పాఠశాలల టెన్త్ క్లాస్ విద్యార్థుల వీడ్కోలు హంగామా స్థానిక ఎన్టిపిసి విశ్వభారత్ హై స్కూల్ లో గురువారం సాయంత్రం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ గారి సతీమణి మనాలి ఠాగూర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రతిభ చూపించిన విద్యార్థులకు అత్యధిక ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులకు బహుమతులు ప్రధానం చేశారు ఇందులో వినయ్ కుమార్ సార్ కి 20వేల రూపాయల వాషింగ్ మిషన్, కుమారి టీచర్ కు 20వేల రూపాయల గోల్డ్ రింగ్స్, మధుకర్ సార్ కు 10000 రూపాయల గోల్డ్ రింగ్ ప్రధానం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులకు బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమాలకు విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ అధ్యక్షత వహించగా సెయింట్ జోసెఫ్ స్కూల్ నవోదయ స్కూల్ హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్ ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ ట్రస్మా నాయకులు అంజా రెడ్డి సమ్మరావు తిరుపతిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు .








## ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన నాగర్ కర్నూల్ జర్నలిస్టులు



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 29 (అక్షరం న్యూస్):** తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా నియమితులైన ఐజేయూ జాతీయ అధ్యక్షుడు కే.శ్రీనివాస్ రెడ్డిని నాగర్ కర్నూల్ జిల్లా జర్నలిస్టులు గురువారం కలిసి పూలే బొకే శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్, సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో కొత్త చైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో పాటు టీయూ డబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండ కింది మాధవరెడ్డి, నాయకులు సందు యాదగిరి, పి.వెంకటస్వామి, అవుట వెంకటస్వామి, మైల గాని శ్రీనివాసులు, బైరెడ్డి వెంకటరెడ్డి, పి.వెంకటేష్, గుడి శ్రీనివాసులుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## శ్రీశైల కాలినడక స్వాములకు భక్తులకు అన్నప్రసాద,ఫల,అల్పహారం వితరణ



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 29 (అక్షరం న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ లో శ్రీ లలితా సహస్ర నామసేవా సమితి, కొల్లాపూర్ చౌరస్తాలోని ఆకారపు కుమారస్వామి చారిటబుల్ ట్రస్ట్,జ్ఞానేశ్వర్ సేవా ట్రస్ట్ ద్వారా ఆకారపు కుటుంబ సభ్యుల అధ్వర్యంలో శ్రీశైలం కు కాలినడకన వాహనాలలో వెళ్ళే శివస్వాములకు భక్తులకు మధ్యాహ్నం అన్న ప్రసాదం (బిక్ష) ,రాత్రి అల్పాహారం పంపిణీ చేస్తున్నారు. హౌసింగ్ బోర్డ్ లో ఈనెల 26 నుండి, జ్ఞానేశ్వర వాత్సల్య మందిర అరక్షిత బాలికల ఆశ్రమం ప్రాంగణంలో ఈనెల 28నుండి శ్రీశైలంవెళ్ళేస్వాములకు, భక్తులకు అన్నప్రసాదము ,వసతి ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ అధ్యక్షులు ఆకారపు విశ్వనాథమ్, కొత్త రేవతి తెలిపారు.ఆశ్రమ ఆవరణంలో స్వాములకు స్నానము చేయుటకు,విశ్రాంతి కోసం, సెల్ చార్జింగ్, ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేశారు.ఈ అవకాశాన్ని శ్రీశైలం వెళ్లే స్వాములు భక్తులు వినియోగించుకోవాలని నిర్వాహకులు విశ్వనాథమ్,కే. రేవతి తెలిపారు.సభ్యులు శంకరయ్య,నరసింహస్వామి,రవికుమార్,బద్రీనాథ్,,ఓంకార్,బాలస్వామి,రామానంద, లలిత సహస్ర సేవాసమితి సభ్యులు మహిళలుపాల్గొన్నారు.వివరాలకు 9848320723 ,9010423434,9989855878 లో సంప్రదించాలన్నారు.

# రాష్ట్రస్థాయి స్పెల్విజార్డ్ పోటీలో విద్యార్థులకు బహుమతులు

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 29 అక్షరం న్యూస్:** తెలంగాణ ఆంగ్ల భాష ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో 26న సోమవారం హైదరాబాదులోని అనురాగ్ యూనివర్సిటీలో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్పెల్విజార్డ్ పోటీలో ప్రాథమికోన్నత మరియు ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ నంది మేడారం పాఠశాల ధర్మారం మండల్ 8వ తరగతి విద్యార్థిని జోషిత రెండవ స్థానం మరియు కేజీబీవీ మోడల్ స్కూల్ విభాగం నుండి కేజీబీవీ అంతర్గాం పాఠశాలకు చెందిన 8వ తరగతి చెందిన విద్యార్థిని అక్షర రెండవ స్థానంలో బహుమతి గెలుపొందినారు ఇట్టి విద్యార్థులను ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు వంగ అశోక్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి మాధవి చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఏఎంఓ షేక్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు జడ్పీహెచ్ఎస్ నంది మేడారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత గైడ్ టీచర్ రాజ్ కుమార్ లతా జడ్.పి.హెచ్.ఎస్ అప్పన్నపేట ఆంగ్ల ఉపాధ్యాయులు కనకయ్య మరియు సిఆర్పి తిరుపతి ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది



## మహిళలు ఆర్థికంగా ఎదగాలి



**వరంగల్ జిల్లా /సంగెం /ఫిబ్రవరి 29/అక్షరం న్యూస్:** సంగెం మండల కేంద్రంలో శాంతి మండల సమైక్య కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ- గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో వివోఏలకు,సీసీలకు లఖ్ పతి దీదీ శిక్షణ కార్యక్రమం ఏపియం డి.కిషన్ అధ్యక్షతన నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఫామ్ ఏపియం సుధాకర్ తెలిపారు. మహిళలు జీవనోపాధి కల్పించాలని ఉద్దేశంతో గేదెల పెంపకం, డైరీ, చేపలు, కూరగాయల సాగు, సోలార్, టైలర్, ఎంబ్రాయిడరీ, పండ్ల అమ్మకము, కిరాణా షాపులు, జనరల్ స్టోర్స్, వస్త్ర దుకాణాలు, మహిళలను ప్రభుత్వం లక్షాధికారులను చేయడం భాగంగా ప్రతి సంవత్సరము లక్ష రూపాయలు ఆదాయం వచ్చే పనుల వైపు జీవనోపాదులు కల్పించి వారి అభివృద్ధికి కృషి చేయాలన్న లక్ష్యంతో మహిళా సంఘాల పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిలు బి సురేశ్ ,జి కుమార స్వామి, జి ఏలియా, ఎస్ రాజయ్య వి.స్వరూప రాణి,టి, కృష్ణమూర్తి, సుజాత, కృష్ణ, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**- రాముని పేరుతో బిజెపి మత రాజకీయం**
**- ప్రజల ఓట్లు కావాలి.. ప్రజా సమస్యలు వద్దా...?**
**- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 29 (అక్షరం న్యూస్):** రాముడు ప్రజలందరి వాడని ఓట్ల కోసం బిజెపి మత రాజకీయాలకు తెరతీసిందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి విమర్శించారు. గురువారం మండలంలోని వంగరలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల కోహెడ లో మంత్రి పొన్నం ప్రభాకర్ తల్లిపై బిజెపి ఎంపీ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. పొన్నం ప్రభాకర్ తల్లిపై బండి సంజయ్ మాట్లాడిన మాటలను ఖండించారు. వెంటనే ఎంపీ బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్ కి బేషరతు గా క్షమాపణ చెప్పాలన్నారు. బిజెపి రాజకీయ లబ్ధి కోసమే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తుందని ఆరోపించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బండి సంజయ్ ఎంపీగా ఉండి ఏ అభివృద్ధి చేశాడో చెప్పాలన్నారు. ప్రజల పక్షాన, ప్రజా సమస్యలు తీర్చాలే కానీ తల్లితో రాజకీయాలు



చేయకూడదన్నారు. అన్నం పెట్టే రైతులకు, బిజెపి ప్రభుత్వం సున్నం పెడుతుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం రైతులకు మద్దతు ధర, నిత్యవసర వస్తువుల ధరల తగ్గింపు,సాగు చట్టాలను అమలు చేయాలని అన్నారు. దేశ వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల వేడి మొదలైందని, ఇండియా కూటమిలో సీట్ల సర్దుబాటు జరుగుతుందన్నారు. ఇందులో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చొప్పదండి మండల బీసీ సెల్ ఉపాధ్యక్షునిగా యామ తిరుపతి నియామకం

**- యామ తిరుపతి ని నియమించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**చొప్పదండి /కరీంనగర్,ఫిబ్రవరి 29 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణానికి చెందిన యామ తిరుపతిని బీసీ సెల్ చొప్పదండి మండల ఉపాధ్యక్షులుగా చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నియమించారు. ఈ సందర్భంగా యామ తిరుపతి మాట్లాడుతూ భవిష్యత్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, అలాగే తనని బీసీ సెల్ చొప్పదండి మండలం ఉపాధ్యక్షులుగా నియమించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన చొప్పదండి మండలం కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదములు తెలిపారు.

# సూరంపల్లి రామారావును పరామర్శించిన టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 29 (అక్షరంన్యూస్):** గురువారం తెల్లవారుజామున కొనిజర్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సూరంపల్లి రామారావు ను కొంతమంది వ్యక్తులు కత్తులతో దాడికి పాల్పడటంతో ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న సూరంపల్లి రామారావును టీపీసీసీ కార్యదర్శి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్యాంపెయిన్ కో చైర్మన్ కట్ల రంగారావు పరామర్శించారు. సూరంపల్లి రామారావును పరామర్శించిన టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు. ఈరోజు తెల్లవారుజామున కొనిజర్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సూరంపల్లి రామారావు ను కొంతమంది వ్యక్తులు కత్తులతో దాడికి పాల్పడటంతో ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న సూరంపల్లి రామారావును టీపీసీసీ కార్యదర్శి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్యాంపెయిన్ కో చైర్మన్ కట్ల రంగారావు పరామర్శించారు. సూరంపల్లి రామారావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నాటికి పాల్పడిన వ్యక్తుల్ని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. రామారావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నాటికి పాల్పడిన వ్యక్తుల్ని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.



# చింతచెట్టు తండా పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**నల్గొండ/ అడవిదేవులపల్లి/ ఫిబ్రవరి 29/ అక్షరం టౌన్ న్యూస్:** అడవిదేవులపల్లి మండలం లోని చింత చెట్టుతండా ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం జరిగింది. విద్యార్థులు తామే బోధకులై విద్యార్థి దశ నుండి అధ్యాపక దశకు ఎదిగారు. నిజజీవితం లో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాలను అన్వేషించారు. భావి సమాజానికి అవసరమైన కొత్త కొత్త అనుభవాలను నేర్చుకున్నారు.రోజూ పాఠాలు అభ్యసించే విద్యార్థులు ఉపాధ్యాయుల స్థానాల్లోకి చేరి వృత్తి విలువలను తెలుసుకున్నారు.ఉపాధ్యాయుల సహాయం లేకుండానే ఒకరోజు పాఠశాల కార్యకలాపాలను విజయవంతంగా నిర్వహించి అందరి మన్ననలు పొందారు.ఈ వేడుకలలో ఎన్ నవ్య పాఠశాల ప్రదానోపాధ్యాయులుగా, జె అంజలి మండల విద్యాధికారినిగా, ఎన్ మనీషా జిల్లా విద్యాధికారినిగా ,ఎమ్ మహేష్ జిల్లా కలెక్టర్ గా,



సంగీత,నందిని,హర్షవర్ధన్, బిందు,శివాని లు ఉపాధ్యాయులుగా విద్యార్థులే ఉపాధ్యాయులై , అధికారులై, ప్రజాప్రతినిధులై తమ పాత్రలను చక్కగా పోషించి మెప్పించారు అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు కె రామ్మూర్తి మాట్లాడుతూ వివిధ రంగాలలో విద్యార్థులు సాధించే ప్రతిభనే ఆ దేశపు ప్రగతిని నిర్దేశిస్తుందని, దానిలో విద్యారంగ పాత్ర ప్రముఖమైనదని అందుకే విద్యార్థి దశలో అందరూ ప్రతిరోజు పాఠశాలకు హాజరై చక్కని విద్యాబుద్ధులు నేర్చుకొని భావితరాలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు.తమ తమ పాత్రల్లో మంచి ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలను బహూకరించారు. ఈ కార్యక్రమం లో సహోపాధ్యాయులు గుంటూరు ఆశాలత, అంగన్వాడీ టీచర్,మధ్యాహ్న భోజనం నిర్వాహకులు మస్రూ,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు సైకిళ్ళ పంపిణీ

-13 విద్యార్తిని లకు సైకిళ్ళు స్వచ్ఛందంగా పంపిణీ చేసిన
- ఉమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు జమున, ప్రవీణ్ కుమార్



**చొప్పదండి/ కరీంనగర్,ఫిబ్రవరి 29(అక్షరం న్యూస్):** కరీమనగర్ జిల్లా చొప్పదండి లో జిల్లా పరిషత్ ఉన్నత పాతశాలలో విద్యార్తిని లకు సైకిళ్ళు పంపిణీ చేశారు . దూర ప్రాంతం నుండి వచ్చే విద్యార్థిని లకు ఉమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు జమున , ప్రవీణ్ కుమార్ లు స్వచ్ఛందంగా విద్యార్తిని లకు సైకిళ్లను పంపిణీ చేశారు ,ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు వీ .రాజిరెడ్డి , పీడీ కృష్ణ , ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు .

## రైతుల పంటలు రక్షించడం కోసం కాలువ నీళ్ల వేట



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 29(అక్షరం న్యూస్):** ఓదెల కాల్వ శ్రీరాంపూర్ మండలాల రైతుల పంటలను కాపాడడం కోసం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాలతో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మరియు సింగిల్ విండో చైర్మన్. ఆళ్ల సుమన్ రెడ్డి గురువారం కెనాల్ వెంట వెళ్లి వెదురు గట్టు టేన్నల్ నుండి అధికారులతో మాట్లాడి ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయించారు ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ కాల్వ శ్రీరాంపూర్ ఓదెల మండలాల చివరి ఆయకట్టవరకు రైతుల పంటలు కాపాడడం కోసం ఎమ్మెల్యే విజయ రమణారావు అధికారులతో మాట్లాడి మమ్మల్ని పంపించడం జరిగిందని దానికి అనుగుణంగా నీళ్లను విడుదల చేసి రైతుల పంటలు కాపాడతామని అన్నారు అదేవిధంగా రైతులకు పంటలు ఎండిపోకుండా చూడడమే ప్రభుత్వ ధ్యేయమని దానికోసం ఎంతటి శ్రమకైనా సిద్ధమేనని అన్నారు కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ బొంగుని శ్రీనివాస్ కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి లంక సదయ్య వెంకటేశ్వరరావు పలువురు పాల్గొన్నారు.

## గురుకుల ఫలితాలలో జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించిన ఇంజమూరి నాగరాజు



**సూర్యాపేట/నేరేడుచర్ల/ఫిబ్రవరి 29 (అక్షరంన్యూస్):** నేరేడుచర్ల మున్సిపాలిటీ లోని శివాజీనగర్ చెందిన ఇంజామూరి నాగరాజు గురువార%శీ% రోజు విడుదల అయిన గురుకుల ఫలితాల్లో జూనియర్ లెక్చరర్ ఉద్యోగ%శీ% సాధించాడు. ఈ ఫలితాల్లో వచ్చిన ఉద్యోగ%శీ% ఎంతో పట్టుదలతో కృషితో చదివి ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేస్తూ ఎన్నో కష్ట నష్టానాలు జయిస్తూ ఈ ఉద్యోగం సాదించానని తెలిపారు . జూనియర్ లెక్చరర్ గా అర్హత సాధించి జూనియర్ లెక్చరర్ గా ఎంపికై ఉద్యోగం సాధించినందుకు తోటి స్నేహితులు బంధువులు గ్రామ ప్రజలు నాగరాజుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## రఘునాథపల్లి ఎస్ఐగా నరేష్ బాధ్యతల స్వీకరణ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఫిబ్రవరి 29:** రఘునాథపల్లి ఎస్ఐగా దూదిమెట్ల నరేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు. ఇక్కడ ఎస్ఐగా పని చేసిన సిహెచ్. రఘుపతి ఖానాపూర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ కాగా, ఆయన స్థానంలో వెకెన్సీ రిజర్వులో ఉన్న డి.నరేష్ కు రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీ చేస్తు వరంగల్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం అంకిత భావంతో కృషి చేస్తానని, అందుకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు, సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## నువ్వంటే ఏందో తెలిసేట్టు

**సాగిపోనవ ఒనగర్/సైదాపూర్,ఫిబ్రవరి29(అక్షరం న్యూస్):**



గాలి ఎవ్వరి సొత్తు కాదు
నీరు ఎవ్వరి సొత్తు కాదు
వెలుతురు ఎవ్వరి సొత్తు కాదు
చదువు ఎవ్వరి సొత్తు కాదు
జ్ఞానం ఎవ్వరి సొత్తు కాదు
పదవులు ఎవ్వరి సొత్తు కాదు
అధికారం ఎవ్వరి సొత్తు కాదు
ఉద్యోగాలు ఎవ్వరి సొత్తు కాదు
నీకు నువ్వు ఆలోచించు
గింతే అనుకుంటే గంతే
అంతే అనుకుంటే అంతే
మెదడుకు పదును పెట్టు
రేపటి తరానికి మంచిని కనిపెట్టు
ఒకటే జననం ఒకటే మరణం
ఆగితివంటే అగమ్య గోచరం
అవకాశాలకు ఆకాశమే హద్దు
అజ్ఞానం వీడి విజ్ఞానం వైపు
పయనించు సమాజ హితం కోసం
కుళ్ళు కుట్ర కుతంత్రాలు
అవినీతి అరాచకాలు
అంతమొందించుకుంటు
అందరి వాడిగా
నీ బాటలో అందరు వచ్చేటట్టు
నువ్వంటే ఏందో తెలిసేట్టు
సాగిపో నవ నేస్తం.
అనపురం రమేశ్ ఎంఏ తెలుగు
29.02.2024 గురువారం.

# మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి..

- ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 29 (అక్షరంన్యూస్):** మైనర్ డ్రైవింగ్‌లపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల కాలంలో రోడ్డుప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు ముఖ్యకారణం చాలామంది మద్యం తాగి వాహనాలు నడపడం కాగా.. మరొకటి మైనర్ల డ్రైవింగ్ అని పెర్కొన్నారు. కొద్దిరోజులుగా విద్యార్థులు, మైనర్లు బైకులు, కార్లు నడుపుతూ వరుసగా ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రాఫిక్ పోలీసులు వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 59 మైనర్ల వాహనాలను సీజ్ చేసి వారి తల్లిదండ్రులు సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. వాహనాలు ఇచ్చి ప్రోత్సహించడం వల్ల తెలిసీ తెలియని డ్రైవింగ్ చేస్తున్నారన్నారని, దీంతో ప్రమాదాల గురువుతున్నారని తెలిపారు. తరచూ మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులను, వాహనాల యజమానులను సూచించారు.

ఏదైనా జరగరాని సంఘటన జరిగితే ఆ కుటుంబం జీవితాంతం బాధపడాల్సి వస్తుందని, పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం తల్లిదండ్రులకు తీరని లోటన్నారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు గురించి అన్ని పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తద్వార విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈరోజు నెంబరు ప్లేట్ లేకుండా తిరుగుతున్న 54 వాహనాలను సీజ్ చేశారు. నెంబర్ ప్లేట్ తీసుకొచ్చిన వాహనదారులకు తిరిగి వాహనాలు అప్పగించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మోహన్ రావు, ఎస్సై రవి, ఆర్ఎస్సై సాగర్ పాల్గొన్నారు.





# పదో తరగతి పరీక్షల నిర్వహణ పూర్తి బాధ్యత చీఫ్ సూపరింటెండెంట్లదే

- డీఈఓ గోవిందరాజులు




**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 29(అక్షరం న్యూస్):** పదో తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సుపరిండెంట్ లు ప్రధాన బాధ్యత వహించాలని, ఉదాసీనతకు వీల్లేదని నాగర్ కర్నూల్ డిఇఓ గోవిందరాజులు ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో జిల్లా విద్యా శాఖ ద్వారా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులతో అవగాహన కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. మార్చి 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లు, అధికారుల బాధ్యతలపై డిఈఓ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో చీఫ్ సుపరిండేంట్ లు ఎలాంటి అలసత్వం కానీ ఉదాసీనతకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 59 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. వాటిల్లో మొత్తం 10500 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి పరీక్షకేంద్రాలకు ప్రశ్నా పత్రాలు తరలించడం, వాటిని పరీక్షా కేంద్రంలో లెక్క ప్రకారం తీసుకోవడం, తిరిగి సమాధాన పత్రాలను పోస్టు ద్వారా పంపే వరకు చీఫ్ సూపరింటెండెంట్లు పూర్తి బాధ్యత వహించాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు సీసీ కెమెరాల పర్యవేక్షణలో మాత్రమే ప్రశ్నాపత్రాలను తెరవాలని చెప్పారు. సంబంధిత కేంద్రాలకు చెందిన ప్రశ్నాపత్రాల కోడ్ ను జాగ్రత్తగా సరి చూసుకోవాలన్నారు. అధికారులు తప్పనిసరిగా పరీక్షల షెడ్యూలు, మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కనీస మౌళిక సదుపాయాలు బెంచీలు, తాగునీరు, మరుగుదొడ్లు సక్రమంగా ఏర్పాటు చేయాలని సూచించారు. రెండు రోజుల ముందే పరీక్షా కేంద్రాలను శుభ్రం చేసుకోవాలనీ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో కాపీయింగ్ జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. కాపీయింగ్ ను ప్రోత్సహించ వద్దని అలాంటివి తమ ధ్రుష్టికి వస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహణ జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థులకు అకాస్మాత్తుగా ఏదైనా జరిగినా, లేదా ఏదైనా అత్యవసరం ఉన్నా వెంటనే పై అధికారులకు తెలియజేయాలన్నారు. సెంటర్లలోకి ఎట్టిపరిస్థితుల్లో సెల్ ఫోన్ అనుమతి లేదని చెప్పారు. పరీక్షలకు ఇంకా 18 రోజుల సమయం మిగిలి ఉందని, అప్పటివరకు విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టెన్ జిపిఎస్ సాధించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎ .సి.జి. రాజశేఖర్ రావు, సెక్టోరల్ అధికారి షర్ఫుద్దీన్, నోడల్ అధికారి కురుమయ్య సైన్స్ అధికారి కృష్ణారెడ్డి ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజ్ పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ వారి త్రిమూర్తి శివ జయంతి





- ఉత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 29 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన త్రిమూర్తి శివ జయంతి(శివరాత్రి) మహొత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి జెండా ఆవిష్కరించారు.
స్వామి వారి కృప,కరుణ,ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు.. శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శివ జయంతిని రోజులుగా జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయం వారు చేస్తున్న శాంతి బోధనలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయి అన్నారు. జ్ఞాన సూర్యుడైన శివ పరమాత్మ వర్తమాన సమయంలో ఈ సృష్టిపై అవతరించి మానవులలో అజ్ఞాన అంధకారాన్ని తొలగిస్తున్నారని అన్నారు.

# జర్నలిస్టుల గొంతెమ్మ కోరికలు నెరవేరుస్తా..

- ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల పాలన అందిస్తాం
మంత్రి : పొంగులేటి

**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ ఫిబ్రవరి.29/అక్షరం న్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి జర్నలిస్టుల గొంతెమ్మ కోరికలు నెరవేరుస్తానని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కొత్తగూడెం నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో మాటమతి నిర్వహించారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నేతలు మంత్రి తో మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నటువంటి జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని త్వరగా అందే విధంగా చొరవ తీసుకోవాలని కోరడంతో, స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల పాలనలో మీరు అడిగిన అంశాలను రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి అమలు పరిచే విధంగా చర్యలు తీసుకుంటామని, తొందర్లోనే ఈఅంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మీరు కోరిన కోరికలు అన్నీ విధాలుగా నెరవేరస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ దుద్దుకూరు రామారావు, వెలుగు రాజేందర్, కల్లోజు శ్రీనివాస్ ,దాసరి వెంకటేశ్వర్లు, శంకర్, రాజేష్ ,కుమార్,ఈశ్వర్, శివ ,కృష్ణ, నరసింహారావు, కృష్ణంరాజు ,లక్ష్మణ్, సతీష్ ,రాము, సంపత్, ప్రవీణ్, హరి, పాపారావు ,దశరథ్, అఫ్జల్ పఠాన్ ,కుమార్, రవికుమార్, హుస్సేన్ ,చాంద్ ,కనకారావు, రత్నకుమార్, యోహాన్, శాంసన్ రాజ్ ,రాజువ తదితరులు పాల్గొన్నారు.

